



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 24 నవంబర్ 2025


## మున్నూరు కాపులు మహోన్నత శక్తిగా ఎదగాలి

-అన్ని రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

-మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ

-సంబురంగా మున్నూరు కాపుల వన సమారాధన

- భారీగా తరలివచ్చిన కులబాంధు జనం





ఖమ్మం (సూర్య బ్యూరో):

హోరెత్తినసాంస్కృతిక హంగామా మున్నూరు కాపులు మహోన్నత శక్తిగా ఎదిగి అన్ని రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మున్నూరుకాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపునిచ్చారు. నగరంలోని ప్రకాష్ నగర్ ప్రాంతంలోగల కాళ్ళ రామారావు మామిడి తోటలో

2లో

## మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం.....

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క మహిళలకు ఇందిరమ్మ చీర పంపిణీ

-కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ

-బైపాస్ రోడ్డు లోని టీసీవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో

-పాలేరు నియోజకవర్గం లోని మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్






ఖమ్మం (సూర్య బ్యూరో):

మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని, మహిళల ఉన్నతికి పటిష్ట కార్యాచరణ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం బైపాస రోడ్ లో టిసీవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల సహాయ సంఘాల మహిళలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్దర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్ర మాన్ని మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభించామని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం తరపున ఇందిరమ్మ చీరలు ఇంటింటికి వెళ్లి అందజేయాలని

2లో

### 46 డివిజన్లో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో

## ఉచిత వైద్య శిబిరం

-ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి...తుమ్మల యుగంధర్





ఖమ్మం (సూర్య బ్యూరో):

స్థానిక 46 డివిజన్ జూబ్లీ పురలో కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో శరత్ మాక్సిజన్ కంటే ఆసుపత్రి, శ్రీ సాయిరాం హాస్పిటల్స్, మరియు శ్రీ సాయి కేర్ డెంటల్ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు ఆహార

2లో

## ప్రతి విద్యార్థి ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదగాలి....

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, -మనం ఎంచుకున్న రంగాలలో నిష్ణాతులవ్వాలి

-వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుంటే విజయం సాధ్యం

-ఎస్ఆర్ -బిజిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించిన ఎన్.సి.సి. డే వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







ఖమ్మం (సూర్య బ్యూరో):

జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుని, ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా ప్రతి విద్యార్థి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఎస్ఆర్ -బిజిఎన్ఆర్ కళాశాల ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించిన ఎన్.సి.సి. డే వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఎన్.సి.సి. డే వేడుకలలో పాల్గొని అద్భుతంగా నృత్య ప్రదర్శనలు చేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 20 లక్షలకు పైగా యువత సభ్యత్వంతో ఎన్.సి.సి. సంస్థ పని చేస్తుందని, ఇందులో భాగస్వామ్యం కావడం విద్యార్థుల అదృష్టమని అన్నారు. క్రమశిక్షణ, దేశం

2లో

# ప్రతి విద్యార్థి ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదగాలి....

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి









మొదటిపేజీ తరువాయి

గొప్పతనం, దేశానికి మనం ఎలా ఉపయోగపడాలి అనే భావన విద్యార్థులలో ఎన్.సి.సి. ప్రేరేపిస్తుందని, జీవితం ఉత్తమంగా గడిపేందుకు అవసరమైన జీవన నైపుణ్యాలు ఎన్.సి.సి. సంస్థ విద్యార్థులకు నేర్పిస్తుందని అన్నారు. విజయం కోసం మాత్రమే పని చేస్తే మంచి ఫలితాలు రావాలని, మనం చేసే ప్రతి పని అద్భుతంగా చేసినప్పుడు ఆటోమేటిక్ గా విజయవంతం అవుతామని అన్నారు. మనం చేసే ప్రతి పనిలో 100 శాతం మనం ఎఫర్ట్ పెట్టాలని అన్నారు. వైఫల్యాలు లేకుండా గొప్ప స్థానానికి ఎదిగిన వ్యక్తులు మనకు సమాజంలో ఎవరూ కనబడరని, వైఫల్యాల నుంచి నేర్చుకున్న పాఠాలు సరి చేసుకుంటూ పని చేస్తే విజయం సాధిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని, దానిని సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత దేశంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం వికసిత్ భారత్ కార్యక్రమం చేపట్టిందని, యువత తమ వద్ద అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే గొప్ప ఫలితాలు సాధిస్తారని కలెక్టర్ తెలిపారు. చిన్నతనం నుంచి ఒక మంచి ఐఏఎస్ కావాలని తన లక్ష్యాన్ని 5వ అటెంప్ట్ లో సాధించానని, నాలుగు సార్లు వైఫల్యం చెందిన నిరుత్సాహ పడకుండా చేసిన తప్పులను సరి చేసుకుంటూ లక్ష్యం వైపు ప్రయాణం కొనసాగించడం వల్లే ఆల్ ఇండియా టాపర్ వన్ గా సివిల్స్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించానని అన్నారు. వైఫల్యంతో జీవితం ముగిసిపోదని, ప్రతి వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకుంటూ మన నైపుణ్యాలను ఇంప్రూవ్ చేసుకుంటూ పనిచేస్తే మంచి విజయం సాధిస్తామని అన్నారు. మనం ఎంచుకున్న రంగంలో నిష్ణాతులుగా తయారు కావాలని , తల్లి దండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో ఇతరులకు ఆదర్శంగా నిలిచే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అంతకుముందు విద్యార్థులు చేసిన సామాజిక ప్రదర్శనలు అందరిని ఆలోచనలు తట్టిలేపాయి. దేశభక్తి గీతాలతో చేసిన పలు రకాల నృతాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. కమాండెంట్ నవీన్ యాదవ్, ఎస్.కె. భద్ర, పలు విద్యాసంస్థ నిర్వాహకులు రవిమారుతి, పార్వతీ రెడ్డి, అధికారులు, పాల్గొన్నారు.

# 46 డివిజన్లో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మొదటిపేజీ తరువాయి



అలవాట్లను సమీక్షించుకోవాలని, పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలి అని వారు కోరారు. ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లను అభినందించారు. దీనికి సహకరించిన హాస్పిటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఉచితంగా మందులను అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది ప్రజలు వైద్య సదుపాయం పొందారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించాలని సదుద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని, గతంలో కూడా చాలాసార్లు ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని వారు తెలిపారు. వ్యాధి తీవ్రతను బట్టి ఉచితంగా శస్త్ర చికిత్సలు కూడా హాస్పిటల్స్ నందు చేపిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా హాస్పిటల్స్ సిబ్బంది, నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగాండ్ల దీపక్ చౌదరి, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నాయకులు నాలం సతీష్, సింగం అంజయ్య, తొగరు భాస్కర్, భోజడ్ల సత్యనారాయణ, దయ్యాల నాగేశ్వరరావు బాల్దే నాగేశ్వరరావు, కాటం కొమరయ్య, జెట్ట కృష్ణయ్య, కాటం యాదయ్య, ఎమ్మె రామకృష్ణ, గోనెల రవిశంకర్ కన్నం రమేష్, అల్లె సాయికిరణ్, సుదగాని మల్లికార్జున్, గర్శకోటి నారాయణ, ఊటుకూరి ఆంజనేయులు, వేముల విజయ్, కర్రె వినోద్, కాసం శ్రీకాంత్, ఎరుకన బోయిన వెంకటేశ్వర్లు, ఎస్ కే జానీ మియా, కేసోజు వీరాచారి వెలిశాల వెంకటేశ్వర్లు, షేక్ నజీర్, షరీఫ్, మోటె జగదీష్, బచ్చసాయి, బండ నరేష్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం.....

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





మొదటిపేజీ తరువాయి

అన్నారు. గ్రామాల్లో అర్హులైన అందరికి తప్పకుండా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, ఏలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు. పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. జిల్లాకు ఇప్పటివరకు నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, గ్రామాల వారిగా ఉన్న ప్రత్యేక అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా, మండల, గ్రామ మహిళా సమాఖ్యలు, సెర్ప్ సిబ్బందిని సమన్వయం చేసుకొని చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో అర్హులైన మహిళలు మొత్తం 53 వేల మందికి చీరెలు పంపిణీ సజావుగా జరిగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీస్ ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వివరించారు. స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని తెలిపారు. పండగ వాతావరణం లో పాలేరు నియోజకవర్గం లో చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పాలేరు నియోజకవర్గం లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక పురోగతికి తోడ్పుతుందని తెలిపారు. ఒక అన్న చెల్లెకు అందించే కానుకగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి అర్హులైన ప్రతి మహిళలకు చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం రాబోవు కాలంలో మహిళల సంక్షేమం మరియు అభివృద్ధికై అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సన్యాసయ్య, మద్దులపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ హరినాథ్ బాబు, తహసీల్దార్లు రాంప్రసాద్, విల్సన్, వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు మహోన్నత శక్తిగా ఎదగాలి

మొదటిపేజీ తరువాయి



మున్నూరు కాపుల వన సమారాధన కార్యక్రమం ఆదివారం ఆనందోత్సాహాలతో జరిగింది ఈ కార్యక్రమానికి కృష్ణ అతిధి గా హాజరై మాట్లాడారు రాజకీయంగా సామాజికంగా మున్నూరు కాపులు సమాజంలో ఆకాశమే హద్దుగా ఎదగాలని సూచించారు ప్రతి అవకాశాన్ని చురుకుగా సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి చేరాలన్నారు సమాజంలో ఆర్థికంగా వెనకబడిన మున్నూరు కాపులను ఆర్థికంగా ఎదిగిన మున్నూరు కాపులు సహృదయంతో సహకరించి వారిని వివిధ రంగాల్లో ఎదిగేలా ప్రోత్సహించాలన్నారు విద్యార్థులు ,యువతల నైపుణ్యాలు పెంచే విధంగా సహకరించాలని కోరారు.

### ఘనంగా మన సమారాధన

మున్నూరు కాపుల వన సమారాధన ఘనంగా జరిగింది తొలుత వేదికపై స్వాగతం నృత్యాలతో ఆహ్వానం పలకగా కళాకారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించాయి అత్యధిక సంఖ్యలో మామిడి తోటకు తరలి రావడంతో వనభోజన సందడి కోలాహలంగా సాగింది బిజీ బిజీగా లేకుండా ఉన్న మున్నూరు కాపులు ఆటవిడుపుల ఆదివారం నిర్వహించిన వనభోజన కార్యక్రమం అందరిలో ఉత్సాహాన్ని నింపింది కులాసాల కబుర్లు చెబుతూ బంధుమిత్రులను ఆప్యాయంగా పలకరించుకుంటూ నిర్వహించిన వనసమారాధన మధుర అనుభూతులను కలిగించింది మహిళలకు పిల్లలకు నిర్వహించిన ఫన్నీ గేమ్స్ ఉల్లాసాన్ని నింపాయి అనంతరం ఇటీవల ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు బిడ్డలను,వివిధ డివిజన్ ల అధ్యక్ష కార్యదర్శులు గా ఎన్నికైన కులబందువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు కొత్త సీతారాములు కనకం జనార్ధన్ మూలగుండ్ల శ్రీహరిమెంతుల శ్రీశైలం మలిశెట్టి వెంకటేశ్వర్లు 33 వ డివిజన్ కార్పొరేటర్ తోట ఉమారాణి యర్రా అపా ్పరావుకుమ్మరి కుంట్ల వెంకటనారాయణ పెళ్ళూరి విజయ్ కుమార్ నూనె శశిధర్ మాటేటి రవి మాటేటి కిరణ్ మాటే టి రాకేష్ పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

-విద్యుత్ సంస్కరణల సర్కులర్ ఉపసంహరించుకోవాలి

-గిట్టుబాటు ధరలు కల్పించాలి

-రైతు, కార్మిక సంఘాల సంయుక్త సమావేశం డిమాండ్

-సోమవారం వైరా లో రైతులు, కార్మికుల నిరసన



**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-**

కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నుంచి అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అని, విద్యుత్ సంస్కరణల సర్కులర్ ఉపసంహరించుకోవాలి, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి అని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చ కార్మిక సంఘాల సమన్వయ కమిటీ దేశ వ్యాప్త నిరసన లో భాగంగా సోమవారం వైరా లో రైతులు కార్మికుల ప్రదర్శన జయప్రదం చేయాలని రైతు, కార్మిక సంఘాల సంయుక్త సమావేశం పిలుపునిచ్చింది.ఆదివారం వైరా లో జరిగిన రైతు, కార్మిక సంఘాల సమావేశం లో రైతు, కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ భారత దేశం లో బ్రిటిష్ కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి శుక్రవారం నుంచి అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు, లేబర్ కోడ్స్ అమలు వల కోట్లాదిమంది కార్మికులు కనీస వేతనాలు, పని భద్రత కోల్పోవడం తోపాటు మహిళా కార్మికులతో రాత్రి పని చేయుచ్చ అవకాశం ఇస్తుందని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు, 2020 ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని , స్వామి నాథన్ కమీషన్ సిఫార్సులు అమలు, మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించడం కోసం రైతులు, కార్మికులు ప్రదర్శనలు జయప్రదం చేయాలని కోరారు, పత్తి రైతులను ఆదుకోవాలి అందుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేశారు, రైతు, కార్మిక సమస్యలు పరిష్కారం కోసం దేశవ్యాప్త నిరసన లో భాగంగా నవంబర్ 24 వైరా లో ఉదయం 10 గంటలకు జరిగే రైతు కార్మిక సంఘాల నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎస్ కె ఖాసిం, రైతు సంఘం పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, సిఐటియు పట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు, ఏఐటీయూసీ నాయకులు, బమిట్టపల్లి రాఘవరావు, బిఆర్ఎస్ కెవి నాయకులు రవి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, కొండా రామకృష్ణ,ఎస్ కె బిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎం.వెంకటాయపాలెంలో కాంగ్రెస్‌కు కొత్త ఊపు

**- తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాల చేరిక**

**ఖమ్మం రూరల్ :సూర్య మేజర్ న్యూస్**



పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.చేరిక సభలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కందుకూరి వెంకట్ నారాయణ, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగమణి, బేతంపూడి రాయుడు, నాగండ్ల ఉపేందర్, కొమ్ము వెంకన్న, కొమ్ము నాగయ్య, వడ్లమూడి భాస్కర్, మద్దెల నాగయ్య, బేతంపూడి మధు, రామగిరి సత్యం, పడియాల వెంకట్ నారాయణ, జంపయ్య, రాజు, సుందర్ రావుతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

# ఖమ్మంలో దీక్షా దివాస్ సన్నాహక సమావేశంలో మాట్లాడిన ఎంపి వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కాంగ్రెస్ సర్కార్ అవలంభిస్తున్న తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా తిరుగబడుదామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రజలకు పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో అన్ని విధాలా వైఫల్యం చెందిందన్నారు.కాంగ్రెస్ అసమర్థ పాలన పట్ల విసిగి వేసారిన ప్రజల తిరుగుబాటు ఖమ్మం జిల్లా నుంచే మొదలవుతుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం “తెలంగాణ తెచ్చుడో-కేసీఆర్ సచ్చుడో”అంటూ మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2009 నవంబర్ 29వతేదీన చేపట్టిన “దీక్షా దివస్”ను ప్రపంచానికి మరోమారు గుర్తు చేసేందుకు గాను వచ్చే శనివారం జరిగే కార్యక్రమానికి సన్నాహకంగా ఖమ్మంలో పార్టీ శ్రేణులు సమావేశమయ్యారు.ఖమ్మం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు ఆధ్వర్యాన ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి తదితర ప్రముఖులు ప్రసంగించారు.జిల్లాలోని 5 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి హాజరైన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలను ఉద్దేశించి ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని



కాంగ్రెస్ నాయకులు చేసిన మోసాన్ని ప్రజలకు వివరిద్దామన్నారు. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులు, వేధింపులు,పెట్టే కేసులకు ఏ మాత్రం భయపడకుండా మనమందరం మరింత సంఘటితమై ధైర్యంగా ముందుకు సాగుదామన్నారు.పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లా లోని అత్యధిక సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ,ఆ తర్వాత మునిసిపాలిటీలో విజయఢంకా మోగించడం ద్వారా ఖమ్మం సత్తా చాటుదామని, పార్టీ బలోపేతానికి మన వంతు కృషి చేద్దామని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఈనెల 29వతేదీన నిర్వహించే “దీక్షా దివస్”కు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు పార్టీ శ్రేణులను కోరారు.ఈ సందర్భంగా “జై తెలంగాణ జైజై తెలంగాణ”,”జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్”, ”వర్థిల్లాలి వర్థిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి”అని పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు కూరాకుల నాగభూషణం, లింగాల కమల్ రాజ్,ఉప్పల వెంకటరమణ,పగడాల నాగరాజు, సుబ్బారావు, పగడాల నరేందర్,బెల్లం వేణు,ఖమర్, తిరుమల్,తాజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులను ఆదుకుంటాం

**-డాక్టర్ కాప మురళీకృష్ణ**

**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-**




వైరా లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం లయన్స్ క్లబ్ కంటి ఆస్పటల్ నందు తల్లాడకు చెందిన గార్లపాటి ఏసుకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చొరవతో ఆయన చేతులు మీదుగా ట్రై సైకిల్ ను అందించారు ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ గతంలో కూడా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులను ఆదుకున్నామని వారి కావలసిన ట్రై సైకిల్స్ ను లయన్స్ క్లబ్ నుండి ఎంతోమందికి అందించామని తెలిపారు అర్హులైన నిరుపేదల నాదుకోవడంలో వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేట్ విజన్ క్లబ్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు లయన్స్ కంటి హాస్పటల్ నిర్వాహకులు ఉండ్రు శ్యాంబాబు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ తదితరులు పాల్గొన్నారు

# ఇందరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. పెనుబల్లి మండలం పాత కారాయి గూడెం గ్రామంలో లబ్ధిదారులు ఉగ్గాల చెన్నమ్మ, వెంకటేశ్వరరావు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లబ్ధిదారులు ఎమ్మెల్యే దంపతులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు





వంకాయలపాటి వెంకటేశ్వరావు, చీకటి రామారావు, గూడూరు మాధవరెడ్డి, అలుగోజు చిన్న స్వామి, సత్తుపల్లి నియో జకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వనాథ్, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు రావు,కర్రీ వెంకటేశ్వర రావు, వంకాయలపాటి పవన్, ఆళ్ల నరేంద్ర, కర్రి కమలాకర్, దూదిపాల ప్రసాద్, దాము, కిరణ్, మాధవ్, కిషోర్ పోతురాజు కిషోర్, జీవన్, మనోహర్, పాకలపాటి సతీష్, కర్రి సదా, రమేష్, పెనుబల్లి,కొత్త, పాత కారాయి గూడెం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా ప్రసాదరావు షష్టిపూర్తి వేడుకలు


**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రతి ఒక్కరి జీవితంలో వివాహ బంధం ఎంతో గొప్పగా ఉండాలని కోరుకుంటారు. ఆ వివాహాన్ని ఎంతో అంగు ఆర్భాటాలతో చేసుకున్నామో, షష్టిపూర్తి కూడా అలానే జరుపుకోవాలని అనుకుంటారు. అలాంటి వేడుక ఆదివారం మధిర పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగింది. మధిర పట్టణ ప్రముఖ వ్యాపారి జర్నలిస్ట్, సేవా తత్పరిత కల వ్యక్తి పల్లపోతు ప్రసాదరావు రాజ్యలక్ష్మి ల షష్టిపూర్తి వేడుక స్థానిక అభిరామ్ టవర్స్ లో కన్నుల పండుగ నిర్వహించారు. ఈ వేడుకకు పట్టణంలోని ప్రముఖులందరూ హాజరై షష్టిపూర్తి దంపతులకు దీర్ఘాయు కలగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు పట్టణ పుర ప్రముఖులు సిమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మధిర సేవా సమితి సభ్యులు వివిధ ఉపాధ్యాయ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నూతి సత్యనారాయణ గౌడ్ నియామకం

- డిప్యూటీ సీఎం ప్రధాన అనుచరుడు
- విధేయతకు దక్కిన గౌరవం
- మరోసారి వైరాను వరించిన డిసిసి పీఠం



వైరా సూర్య ఆర్సి ః-

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన నూతి సత్యనారాయణ గౌడ్ కు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పీఠం వరించింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పీఠం మరొకసారి వైరావాసికి వ వరించటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. సామాజిక వర్గాల సమీకరణలో బీసీకి చెందిన నూతి సత్యనారాయణ ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తూ ఏ ఐసిసి జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. 2018 సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఖమ్మంజిల్లా అధ్యక్షునిగా పువ్వాళ దుర్గాప్రసాద్ కొనసాగారు అయితే ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బీసీలకు ప్రాధాన్యత ఇవ్వడం తో జిల్లా అధ్యక్షునిగా వైరాకు చెందిన మూతి సత్యనారాయణ గౌడ్ కు అవకాశం లభించింది 1985 వ సంవత్సరం నుంచి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నూతి సత్యనారాయణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడిగా పని చేస్తున్నారు . ఖమ్మం జిల్లా అధ్యక్ష పదవిని బీసీలకు కేటాయించేందుకు భట్టి విక్రమార్క కృషి చేశారు వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో నూతి అనంతరాములు అన్నపూర్ణ దంపతులకు జన్మించిన సత్యనారాయణ ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు వైరా మండలం పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించారు. హైదరాబాదులోని చిక్కడపల్లిలో ఇంటర్ డిగ్రీ పూర్తి చేశారు 1984 సంవత్సరంలో యూత్ కాంగ్రెస్ నాయకుడిగా పని చేశారు 1985 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు 1987వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అకౌంటెంట్ ఉద్యోగాన్ని సాధించిన ఆయన తమిళనాడు రాష్ట్రంలో ఐదు సంవత్సరాలు తన విధులు నిర్వహించారు. 1992 సంవత్సరంలో ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించారు. సమాజ అభివృద్ధి కోసం సత్యనారాయణ అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించారు అప్పట్లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిర్వహించిన కాంగ్రెస్ బలోపేతయాత్ర రైతు సంక్షేమ యాత్ర ప్రజాస్వామ్య పరిరక్షణ యూత్ పీపుల్స్ మార్చ్ తదితర కార్యక్రమాలకు సత్యనారాయణ కోఆర్డినేటర్ గా వ్యవహరి ంచారు గత మూడు పర్యాయాలుగా టీపీసీసీ కమిటీలో జనరల్ సెక్రెటరీగా కొనసాగుతున్నారు ప్రస్తుతం భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జిగా కూడా ఆయన పని చేస్తున్నారు . అయితే స్థానిక సంస్థ ల ఎన్నికల్లో వైరా నుంచి జడ్పిటిసి గా పోటీ చేసి జిల్లా పరిషత్ చైర్మన్ రేస్ లో ఉండాలని ఆయన భావించారు అయితే అనూహ్యంగా ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్ పదవి ఎస్టీలకు రిజర్వ్ అయింది దీంతో ఆయన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేశారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో ఆయనను ఈ పదవి వరించింది తనను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించేందుకు కృషి చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

**పలువురు అభినందనలు**

నూతి సత్యనారాయణకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పద లభించడం పట్ల రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పు వాళ్ళ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి పమ్మి అశోక్ వెంకటేశ్వర్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ బొళ్ల గంగారావు పొదిలి హరినాథ్ చౌదరి డాక్టర్ కాప మురళీకృష్ణ లగడపాటి ప్రభాకర్ రావు ముళ్ళపాటి సీతారాములు ఏదునూరి బుజ్జి తోటకూర శ్రీకాంత్ రంగా జనార్దన్ రావు మరికంటి రాంగోపాల్ వీరబాబు యాదవ్ బాలాజీ నాయక్ దొడ్డ పుల్లయ్య మల్లు రామకృష్ణ నూతి వెంకటేశ్వరరావు పొట్లపల్లి నాగేశ్వరరావు మల్లు పట్టయ్య మొగులూరు సత్యనారాయణ ముత్యాల కోటేశ్వరరావు వీరంశెట్టి సీతారాములు కన్నెగంటి నగేష్ తదితరులు అభినందనలు తెలిపారు.

# హంతకులను తక్షణమే అరెస్ట్ చేయాలి

- సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

సిపిఎం నేత సామినేని రామారావు ను హత్య చేసిన హంతకులను తక్షణమే అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ డిమాండ్ చేశారు.ఆదివారం పెనుబల్లి మండలం వీఎం బంజర్ సిపిఎం కార్యాలయంలో సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదినేని మాట్లాడుతూ రామారావు హత్య జరిగి 25 రోజులు గడిచిన హంతకులను పట్టుకోవడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. హంతకులను అరెస్టు చేయాలని ఈనెల 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి, కాంగ్రెస్ మినహా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు రామారావు హత్యను తీవ్రంగా ఖండించడంతోపాటు దోషులను వెంటనే అరెస్టు చేయాలని జరగనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొంటున్నారని ఈ సందర్భంగా వివరించారు. కేంద్రంలోని బిజెపి అవలంబిస్తున్న వ్యతిరేక చట్టాల వల్ల అసంఘటితనంగా కార్మికులకు, వ్యవసాయ రంగ కార్మికులతో పాటు




రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు, జాజిరి శ్రీనివాసరావు,మండల కార్యదర్శులు గాయం తిరుపతిరావు, సర్వేశ్వరరావు, జగన్ మోహన్ రావు, జాజిరి జ్యోతి, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, డివిజన్ కమిటీ సభ్యులు రావుల రాజబాబు, పాకలపాటి ఝాన్సీ, పులి కృష్ణయ్య, శీలం పకీరమ్మ పాల్గొన్నారు.

# ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కాంగ్రెస్ పార్టీ కొత్త సారథులకు

## ఎంపీ రఘురాం రెడ్డి శుభాకాంక్షలు, అభినందనలు

ఖమ్మం (సూర్య బ్యూరో):

కాంగ్రెస్ పార్టీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్షుల నియామకం పట్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలిగా దేవీప్రసన్న, ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నూతి సత్య నారాయణ, ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షుడిగా నాగండ్ల దీపక్ చౌదరి నియమితులవడంతో.. వారికి ఆదివారం ఓ ప్రకటనలో ఎంపీ శుభాకాంక్షలు, అభిన దనలు తెలి పారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయ పరు చుకుని.. క్షేత్రస్థాయిలోకి రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రవ ాలను మరింతగా తీసుకెళ్లాలని సూచించారు.



# నూతి సత్యనారాయణకు అభినందనలు

- పొదిలి హరినాథ్ చౌదరి

వైరా సూర్య ఆర్సీః



వైరా కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అనుచరుడు నూతి సత్యనారాయణ గౌడ్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి రావడం పట్ల పొదిలి హరినాథ్ చౌదరి హర్షం ప్రకటించారు. అంకితభావంతో పార్టీ ప్రతిష్టకు బలోపే తానికి కృషిచేసిన సత్యనారాయణకు పదవిలభించటం ఆయన కార్యదీక్షకు నిదర్శనమని ఆయన అన్నారు సత్యనారాయణ సారధ్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు నిజమైన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఇది నిదర్శనమని హరినాథ్ పేర్కొన్నారు మున్ముందు కూడా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కార్యకర్తల మనోభాలు కనుగుణంగా పనిచేయాలని హరినాథ్ ఆకాంక్షించారు

# వైరా డీఈ గా వి.సి బాబురావు

వైరా సూర్య ఆర్సి ః



ఖమ్మం ప్రమోషన్ గా పని చేస్తున్న ఎల్లంపల్లి రమేష్ కుమార్ ప్రమోషన్ పైన, విసి బాబురావు ( యఫ్ఏసి) స్థానంలో వైరా,విద్యుత్ శాఖ, డివిజనల్ ఇంజనీర్ గా పూర్తి బాధ్యతలు స్వీకరించిరు ,మాట్లా డుతూ వినియోగదారులకు, నాణ్య మైన విద్యుత్ అందించడానికి కృషి చేస్తాను అని తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో విసి చిన్న బాబురావు డిఈ (టి) ఖమ్మం, యన్.రామారావు డిఈ,ఖమ్మం,బి.శ్రీనివాసరావు డిఈ.మధిర, వైరా ఏడీఈ.పి.కిరణ్ కుమార్, ఆనంద్ ఏడిఈ , ఏఈ పి.సుందర్ కుమార్,పి.వెంకట సాయి మరియు డివిజన్,అకౌంట్ స్టాఫ్,ఓ%ఏ%మ్ స్టాఫ్ శుభాకాంక్షలు తెలిపారు.

# స్వామియే శరణం అయ్యప్ప

## -అంగరంగ వైభవంగా ఇరుముడి



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లోని అప్పలనరసింహాపురం లో ఆదివారం అయ్యప్ప స్వామి మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురుస్వామి బోయిన పెద్ద గోవిందరావు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం ను నిర్వహించారు.మొత్తం 26 మంది 41 రోజుల పాటు నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు చేసి దీక్ష ను పూర్తి చేశారు.శబరిమల అయ్యప్ప స్వామి సన్నిదానం కు బయలుదే రారు.ఈ సందర్భంగా భక్తులు ఆటా.పాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సాధు రమేష రెడ్డి,నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెనికె జానకిరామయ్య,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని,గడేటి నరసింహారావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం లంకపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. శనివారం రాత్రి లంకపల్లి గ్రామ శివారులో నడుచుకుంటూ రోడ్డు పై వెళుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన స్థలానికి విఎం బంజర్ ఎస్ఐ వెంకటేష్ తన సిబ్బందితో మృత దేహాన్ని పెనుబల్లి ప్రభుత్వ మార్చురికి తరలించారు. మృతుడు వద్ద ప్లాస్టిక్ సంచిలో వున్న చిత్తు కాగితాలు, కాళీ డ్రింక్ బాటిల్స్ బట్టి మృతుడు యాచాకుడిగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై విఎం బంజర్ ఎస్ ఐ కే. వెంకటేష్ దర్యాప్తు చేపట్టారు.

# 35,79,500 రూపాయలు విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్ట..

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఆదివారంనాడు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతులమీదుగా సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం, వేంసూరు మండలం , పెనుబల్లి మండలం కు చెందిన మొత్తం 114 లబ్ధిదారులకు 35,79,500 రూపాయలు విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసినారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గురించి లబ్ధిదారులకు, ప్రజలకు వివరించినారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి పట్టణం, మండలం, పెనుబల్లి, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# వైరా డీఈ గా వి.సి బాబురావు



**వైరా సూర్య ఆర్సి ః**

ఖమ్మం ప్రమోషన్ గా పని చేస్తున్న ఎల్లంపల్లి రమేష్ కుమార్ ప్రమోషన్ పైన, విసి బాబురావు ( యఫ్‌పిసి) స్థానంలో వైరా,విద్యుత్ శాఖ, డివిజనల్ ఇంజనీర్ గా పూర్తి బాధ్యతలు స్వీకరించిరు ,మాట్లాడుతూ వినియోగదారులకు,నాణ్యమైన విద్యుత్ అందించడానికి కృషి చేస్తాను అని తెలియపరిచినారు.ఈ కార్యక్రమంలో విసి చిన్న బాబురావు డిఈ (టి) ఖమ్మం, యన్.రామారావు డిఈ,ఖమ్మం,బి. శ్రీనివాసరావు డిఈ.మధిర, వైరా ఏడీఈ.పి.కిరణ్ కుమార్, ఆనంద్ ఏడిఈ , ఏఈ పి.సుందర్ కుమార్,పి.వెంకట సాయి మరియు డివిజన్,అకౌంట్ స్టాఫ్,ఓ%ఉ%మ్ స్టాఫ్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఇన్ సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి : టీఆర్టీఎఫ్

**–టీఆర్టీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా మట్టా శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శిగా సింగారపు వేణు ఎన్నిక**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ప్రస్తుతం ఇన్ సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు 2010వ సంవత్సరం కంటే ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధరావత్ రాములు రాష్ట్ర ప్రభుత్వమును కోరారు . ఈ సందర్భంగా టీఎన్జీవో భవనంలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లా టీఆర్టీఎఫ్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ సర్వీస్ లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు సర్వీస్ లో కొనసాగాలన్న , ప్రమోషన్ పొందాలన్నా , ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ క్వాలిఫై కావాలనడం అసమంజసమని వపోయారు . గతంలో నిర్వహించిన డీఎస్సీ నోటిఫికేషన్లలో సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులకు టెట్ ప్రస్తావన లేదని 20 మరియు 30 సంవత్సరములు సర్వీస్ కలిగిన సీనియర్ ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ క్వాలిఫై కావాలనడం సమాజసం కాదని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ ( ఎన్ సి టి ఈ ) నిబంధనలను మార్చి సీనియర్ ఉపాధ్యాయులకు ఉప శమనం కలిగించాలని కోరారు . ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది . ఖమ్మం జిల్లా అధ్యక్షులు మట్టా శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శిగా సింగారపు వేణు , అసోసియేట్ అధ్యక్షులుగా బి వీరేంద్ర , ఉపాధ్యక్షులు బి. రమేష్ , ఎన్ వెంకటేశ్వర్లు , బి జాన్ , కార్యదర్శులుగా మందుల బిక్షం , డి శ్రీనివాస్ , జి నరసింహారావు , ఎండి ఇర్ఫాన్ , రాష్ట్ర కౌన్సిలర్స్ గా ధరావత్ రాములు , బానోత్ బాలాజీ , జమ్ముల వెంకటేశ్వర్లు , జినక శ్రీనివాస్ తదితరులను ఎన్నికచేయడం జరిగింది . ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యులు మట్టా శ్రీనివాసరావు , సింగారపు వేణు , గట్టిగుండ్ల దుర్గయ్య , కర్నె సంపత్ కుమార్ , బి వీరేంద్ర , మందుల బిక్షం , సుంచు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు .



జిల్లా ప్రధాన కార్యదర్శిగా సింగారపు వేణు

టీఆర్టీఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా మట్టా శ్రీనివాసరావు

# ప్రచార జాతకు ఘనస్వాగతం పలకాలి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపు**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



నేడు కూసుమంచి వద్దకు చేరుకోనున్న ప్రచార జాతకు ఘన స్వాగతం పలకాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో గల సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మి దకంటిచ్చిన వెంకటరెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ... సిపిఐ శతాబ్ది ఉత్సవాల విజయవంతానికై నల్లగొండ నుంచి బస్సు జాత ఖమ్మం నగరానికి వస్తున్నట్లు తెలిపారు. ఈ జాతకు ఖమ్మం రూరల్ మండలంలోని సిపిఐ శాఖల నుంచి కామ్రేడ్స్ పెద్ద ఎత్తున తరలి వెళ్లి విజయవంతం చేయాలన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా శతాబ్ది వేడుకల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. ఇది ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి దక్కిన గౌరవంగా కొనియాడారు. కావున సిపిఐ శ్రేణులు ఊరు, వాడలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించి వేడుకకు కుటుంబ సభ్యులతో సహా కదలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, వెంపటి సురేందర్,సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు, మున్సిపాలిటీ నాయకులు ఘనపరపు వీరయ్య, షాబాదు సైదిరెడ్డి, కోటా శ్రీనివాసరెడ్డి, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఎం.వెంకటాయపాలెంలో కాంగ్రెస్‌కు కొత్త ఊపు

**– తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాల చేరిక**

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :**



పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.చేరిక సభలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైరు హరినాథ్ బాబు, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కందుకూరి వెంకట్ నారాయణ, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగమణి, బేతంపూడి రాయుడు, నాగండ్ల ఉపేందర్, కొమ్ము వెంకన్న, కొమ్ము నాగయ్య, వడ్లమూడి భాస్కర్, మద్దెల నాగయ్య, బేతంపూడి మధు, రామగిరి సత్యం, పడియాల వెంకట్ నారాయణ, జంపయ్య, రాజు, సుందర్ రావుతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

# దండి సోదరుల రూ. లక్ష విరాళం

**– సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు అందజేత**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

సిపిఐ 100 ఏళ్ల వేడుకకు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ సోదరులు అమరజీవి దండి భాస్కర్, దండి రంగారావు కుటుంబ సభ్యులు రూ. లక్ష విరాళాన్ని జిల్లా పార్టీకి ఇచ్చారు. ఈ నగదును దండి సురేష్ తన కుమార్తె, అల్లుడు, భార్య చేతుల మీదుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి , ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు అందజేశారు. ఈ సందర్భంగా దండి సురేష్ కుటుంబ సభ్యులకు కూనంనేని సాంబశివరావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి , రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆగి ఉన్న లారీ ని ఢీ కొట్టిన ఆటో 5 గురికి తీవ్ర గాయాలు

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

నడిరోడ్డుపై ఆగి ఉన్న లారీని ఆటో ఢీ కొట్టిన సంఘటనలో ఆటోలో ఉన్న ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ రైల్వే లో పనిచేస్తున్న భూక్యా విజయకుమార్, అతని భార్య రోజా వారి కుమారులు విరాజ్, రోషన్ అందరు కలిసి మండలంలోని బర్లగూడెం లో వారి సమీప బంధువు ఇంటి వద్ద ఫంక్షన్ ఉండగా హైదరాబాదు నుండి రాత్రి ట్రైన్లో బయలుదేరిన వారు తెల్లవారుజామున కారేపల్లి రైల్వే స్టేషన్ లో దిగారు. అక్కడినుండి బర్లగూడెం వెళ్లడానికి ఆటో కిరాయికి మాట్లాడుకొని ఆటోలో వెళుతుండగా పాత లింగాల ఎక్స్ రోడ్డు సమీపంలో తెల్లవారుజాము ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా లారీ డ్రైవర్ లారీని నిలిపి ఉంచడంతో మంచు ఉండటంతో ఆటో డ్రైవర్ వినోద్ కు లారీ కనిపించక పోవడంతో లారీని ఢీకొట్టాడు దీంతో ఆటో డ్రైవర్ తో పాటు విజయ్ కుమార్ కుటుంబ సభ్యులు అందరూ ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని 108 వాహనం ద్వారా ఖమ్మం సాయి మారుతి హాస్పిటల్ కు తరలించగా వారికి సీరియస్ గా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. నిర్లక్ష్యంగా ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా లారీని నిలిపి ఉంచిన బయ్యారం ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ కోటా రవీందర్ రెడ్డి పై భూక్య హాబానాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గాయపడిన వారిది గార్ల మండలం మద్రిగూడెం గ్రామానికి చెందిన వారిని ఎస్సై వెల్లడించారు.



# బైక్ ఢీకొని వృద్ధుడు మృతి

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

బైక్ ఢీకొని గుర్తుతెలియని వృద్ధుడు ( 68) మృతి చెందిన సంఘటన పల్లిపాడు గ్రామం చివరలో చోటుచే సుకుంది. గత మూడు రోజుల క్రితం గుర్తుతెలియని ఆ వృద్ధుడు రోడ్డు దాటుతుండగా టీఎస్ 04 ఈవి 6166 అనే నెంబర్ గల మోటార్ సైకిల్ నడుపుతూ ఉన్న వ్యక్తి తన వాహనాన్ని అతివేగంగా జాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఆ వృద్ధుడిని ఢీకొనడంతో తలకు కాళ్లకు బలమైన గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని 108 వాహనాలతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వృద్ధుడి ఆచూకీ కోసం నాటినుండి నేటి వరకు మాచర్లలో ఉంచారు. వృద్ధుడు గడల చొక్కా కలర్ లొంగి ధరించాడు. ఎస్సై సురాజ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ఇందిరమ్మ చీరలు పంపిణీ

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

మండల పరిధిలోని మామునూరు రాజులదేవరపాడు లక్ష్మీపురం అయ్యవారిగూడెం భీమవరం విద్యానగర్ గ్రామాల్లో ఇందిరమ్మ చీరలను పంపిణీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఆదేశానుసారం మహిళలకు అందించారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, యరమల పూర్ణచంద్రారెడ్డి, తలపురెడ్డి నాగిరెడ్డి, షేక్ జానీ బాషా, శీలం వెంకటరామిరెడ్డి, గ్రామదీపికలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



# నిరసన ర్యాలీని విజయవంతం చేయండి

## -అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి బిరేల్లిలాజర్

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం సత్తుపల్లి మండల కమిటీ సమావేశం నీలం రామచంద్రయ్య భవనం లో రాజబాబు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ కల్లూరు డివిజన్ కార్యదర్శి లాజర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 9.12.2021న రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వ్యవసాయ ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడిరపు ద్వారా వచ్చిన మిగులును రైతులకు పంచాలని, కనీస మద్దతు ధరల చట్టం (సి2o50) కొనుగోలుకు గ్యారెంటీ చేస్తూ వెంటనే ప్రభుత్వం జిల్లాలోని అన్ని మండలాలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పంట కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్తి పంట పై 11% పన్ను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న ఒప్పందాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, నూతన మార్కెట్ పాలసీ విధానాన్ని రద్దు చేయాలని, నూతన విద్యుత్ సవరణ బిల్లునుఉపసంహరించుకోవాలని అన్నారు .

ఉపాధి హామీ పథకం లో వ్యవసాయ కార్మికులకు ప్రతి ఒక్కరికి 200 రోజులు పని కల్పించాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో సంయుక్త కిసాన్ మోర్చా ఎస్కేయం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నవంబర్ 25న కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు ఇచ్చిన పిలుపులో భాగంగా ఎస్ కే యం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించాలని ఈ కార్యక్రమానికి రైతులు వ్యవసాయ కార్మికులు సంకటిత అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మూత తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం వెంటనే ఎకరాకు 50వేల రూపాయలు ఇవ్వాలని, అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని వ్యవసాయ కార్మికులకు ఇస్తానన్న సంవత్సరానికి 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని పత్తి కింటాకి 10,075 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .

ఈ సమావేశంలోఅఖిల భారత ప్రగతిశీల వ్యవసాయకార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి గంటా శ్రీనివాస్,తెలంగాణవ్యవ సాయకార్మిక సంఘం నాయకులు జాజిరి శ్రీనివాస్ సిపిఐ మండల కార్యదర్శి యోబు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ) జిల్లా కోశాధికారిఅమర్లపూడి శరత్ ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ సీఐటీయూ జిల్లా నాయకులు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నూతి కి శుభాకాంక్షలు తెలిపిన విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం

వైరా రూరల్ (సూర్య న్యూస్):-

మండల పరిధి లోని స్థానిక స్నానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన నూతి సత్య నారాయణను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ఆదివారం వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన విజ్ఞాన్ స్కూల్ యాజమాన్యం ఈ సందర్భంగా రానున్న రోజుల్లో వారు మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.



జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం
ఖమ్మం

సంక్షేమ పథకాల అమలులో

## దేశానికి ఆదర్శం



- ఆడబిడ్డల సంక్షేమం ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం
- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

12లో

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 24 నవంబర్ 2025

అక్రమానికి..

# ఆనవాళ్లు..

### గోదావరి ఒడ్డునే మిషన్లతో కలప కటింగ్

- టేకు కలపకు అడ్డాగా కొండాయిగూడెం పుష్కర ఘాట్
- పడవల ద్వారా మణుగూరు చేరుతున్న వైనం
- నిద్ర నటిస్తున్న అటవీశాఖ అధికారులు



**మణుగూరు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)**

గోదావరి నదీ తీరాలు అక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయి. యథేచ్ఛగా స్మగ్లర్లు అత్యంత ఖరీదైన టేకు కలపను పడవల ద్వారా ఆవలి ఒడ్డునుండి మణుగూరు మండలంలోని రవాణాకు అనుకూలంగా ఉన్న కొండాయిగూడెం పుష్కర ఘాట్ వద్దకు చేర్చి అక్కడనుండి గుట్టుచప్పుడు కాకుండా అర్ధరాత్రి దాటిన తర్వాత టాటా ట్రాలీల ద్వారా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు.ఇక వర్షాకాలంలో అయితే వరదలకు కొట్టుకువచ్చిన పెద్ద పెద్ద టేకు దిమ్మలను ఒడ్డుకు చేర్చి వారికి కావలసిన సైజుల్లో మిషన్ల ద్వారా అక్కడే కటింగ్ చేసి రవాణా చేస్తున్నారు. మిగతా 8లో





### డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

# ప్రారంభోత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టం

- దేశం గర్వించదగ్గ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించబోతున్నాం
- డిసెంబర్ 2న ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ
- రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలన



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకుని యూనివర్సిటీ ఆవరణలో చేపడుతున్న ఏర్పాట్లను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ్యులు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తదితరులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు. వేదిక, స్టేజ్, శిలాఫలకం, అతిథుల వసతి, మీడియా సెంటర్, పార్కింగ్, రాకపోకలు వంటి అంశాల పరిశీలన అనంతరం ప్రతిపాదిత ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. మిగతా 8లో



జాతీయస్థాయి క్రీడల్లో ముందుకెళ్తున్న

# ఆదివాసి ముద్దుబిడ్డ కుంజ దీపిక

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతి, ప్రశంసా పత్రం



**టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని మొఖంపాడు గ్రామానికి చెందిన అమరుడు కుంజ వెంకటేశ్వర్లు రెండవ సంతానం కుంజ దీపిక క్రీడా రంగంలో విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి గుర్తింపు తీసుకువచ్చింది. కుంజ దీపిక చిన్నతనం నుంచే క్రీడలపట్ల మక్కువ కలిగిన దీపిక ప్రతిభను గమనించిన తండ్రి కుంజ వెంకటేశ్వర్లు ఎల్లప్పుడూ ఆమెను ప్రోత్సహిస్తూ, ధైర్యం నింపుతూ ఆమెకు అండగా నిలిచారు. సొంత గ్రామమైన టేకులపల్లి మండలం మొఖంపాడు లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు, అనంతరం మామకన్ను హాస్టల్లో 5వ నుండి 10వ తరగతి వరకు చదువుతున్న సమయంలోనే దీపిక క్రీడల్లో అసాధారణ నైపుణ్యం చూపింది. మిగతా 8లో



# మానవత్వం పరిమళించిన వేళ ...

- సేవాస్ఫూర్తితో కుల మతాలకతీతంగా ఆదరణ
- సామాజిక సేవలో ఎప్పుడు ముందే...
- చిరునవ్వుతో ఆయన మాట పలకరింపు
- ప్రజా సేవే నా లక్ష్యం.... మహమ్మద్ ముక్తార్ పాషా
- సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం



10లో



# అక్రమానికి...ఆనవాళ్లు

(మొదటిపేజీ తరువాయి)

ఇదంతా ఒక్కరోజు రెండు రోజులు జరిగే అక్రమ తంతేమీ కాదు.పట్ట పగలు వచ్చి టేకు కలపను చూసుకుని రాత్రి వేళల్లో రవాణా జరుగుతున్నా సంబంధిత అటవీశాఖ అధికారులు స్పందించకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పడవల ఒడ్డుకు తీసుకువచ్చిన టేకు కలపకు తాడులను కట్టి ఒడ్డుకు ఉన్న చెట్లకు కట్టి ఉంచుతారు.

**అక్రమానికి...ఆనవాళ్లు**

కొండాయిగూడెం గోదావరి వద్ద కొట్టుకు వచ్చిన భారీ టేకు చెట్లను యంత్రాలతో కటింగ్ చేసిన ఆనవాళ్లు ఇంకా అక్కడే దర్శనమిస్తున్నాయి.కొంతమంది అక్రమార్కులు ఇక్కడ వర్షాకాలంలో వచ్చే టేకు కలపనే కాకుండా..పడవల ద్వారా అవతలి వైపున ఉన్న సుబ్బంపేట,ఎదిర గ్రామాల అటవీ ప్రాంతాలనుండి భారీ స్థాయిలో టేకు దిమ్మలను తీసుకు వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.మరి ఇకనైనా మణుగూరు అటవీశాఖ రేంజ్ పరిధిలోని అధికారులు నిఘా పెడతారో లేదో చూద్దాం.

## జాతీయస్థాయి క్రీడల్లో ముందుకెళ్తున్న

# ఆదివాసి ముద్దుబిడ్డ కుంజ దీపిక

(మొదటిపేజీ తరువాయి)



**క్రీడా విజయాలు**

గుండాల మండలం మామ కన్ను స్కూలును ప్రాతినిధ్యం వహిస్తూ 2024 అండర్–17 కేటగిరీలో మొట్టమొదటిసారిగా నేషనల్‌కు ఎంపిక అయింది.హైదరాబాదులోని గచ్చిబౌలిలో జరిగిన జాతీయ పోటీల్లో రెండో స్థానం ఆ తర్వాత ఎస్ జి ఎఫ్ కి ఎంపిక.నేడు అండర్–19 నేషనల్ ఒరిస్సాలో కబడ్డీలో మొదటి స్థానం మరియు హై జంప్‌లో రెండో స్థానంలో నిలిచింది.ఈ విశేష విజయాలకు గాను కొత్తగూడెం ఏఎంఆర్ఎస్ (ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్) గురుకులం రామవరం తరపున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా బహుమతి, ప్రశంసా పత్రం అందుకోవడం దీపికకు దక్కిన అరుదైన గౌరవం.

**కుటుంబం..విద్య**

తండ్రి కుంజ వెంకటేశ్వర్లు,తల్లి కుంజ సత్యవతి, అక్క కుంజ ప్రియా ప్రస్తుతం మన్‌మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో బి.టెక్ (ఐ టి) 3వ సంవత్సరం చదువుతోంది.ప్రస్తుతం ఇంటర్ కొత్తగూడెం రామవరం ఏఆర్ఎస్ చదువుతోంది. చిన్నతనం నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకుని, కష్టపడి సాధన చేస్తూ రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం దీపిక క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనం.సైంటిఫిక్ స్టడీ ఫోరం (ఎస్ఎస్ఎఫ్ ) తరపునకుంజ దీపికకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చార్వాక తెలిపారు.ఇలాంటి ప్రతిభావంతురాలైన ఆదివాసీ బాలికలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు మరింత ప్రోత్సాహం లభించేలాగా ప్రభుత్వం కృషి చేయాలని ఎస్ ఎస్ ఎఫ్ ఆకాంక్షిస్తుందన్నారు.

# డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టం

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా వ్యవస్థలో ఎటువంటి లోపం లేకుండా అన్ని శాఖలు పోలీసు విభాగంతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అన్ని విభాగాలు చేపట్టాల్సిన బాధ్యతలను శాఖలవారీగా మంత్రి స్పష్టంగా వివరించారు. అనంతరం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దేశంలో ఇప్పటివరకు లేని ప్రత్యేక సబ్జెక్టులతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ను తెలంగాణ ప్రభుత్వం స్థాపిస్తున్నదని పేర్కొన్నారు. గతంలో సింగరేణి సంస్థ నిర్వహించిన స్కూల్ ఆఫ్ మైన్స్‌ను గుర్తుచేస్తూ, 1996లో జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల అవసరాన్ని గుర్తించి అధికారిక గుర్తింపుకు కృషి చేసిన విషయాన్ని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి దృష్ట్యా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, సాధారణ విశ్వవిద్యాలయాలకు భిన్నంగా భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ఉపయోగపడే విధంగా దేశ భవిష్యత్తుకు దోహదం చేసే ప్రత్యేక విశ్వవిద్యాలయం అవసరమని ముఖ్యమంత్రి భావించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో కలిసి ఆరు నెలలపాటు పరిశీలించి, సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించిందని మంత్రి వివరించారు. 'ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా నిలిచిన కొత్తగూడెం జిల్లా, అరుదైన ఖనిజాల లభ్యతతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశంగా ఎంపికైందని, ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ భవిష్యత్ తరాల విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేక కట్టుబాటుతో యూనివర్సిటీ అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు.దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన, దేశానికి పదేళ్లు ప్రధానిగా సేవలందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలను గుర్తిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించారని, మంత్రివర్గం, అసెంబ్లీ ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. 300 ఎకరాల విస్తీర్ణంలో, జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని చెప్పారు. ప్రజా పాలన చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలు ఖరారు చేసినట్టు ఆయన వివరించారు దీనిలో భాగంగా డిసెంబర్ 2న భద్రాద్రి జిల్లాకు యూనివర్సిటీ ప్రారంభానికి ముఖ్యమంత్రి



రానున్నారని ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ ఉంటుందని వివరించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కె. సుజాత, పాల్వంచ డీఎస్పీ కె. సతీష్, పాల్వంచ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో ఎస్ కే టి ఫంక్షన్ హాల్లో చీరల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందుకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ వెనకడుగు వేయలేదని ఆయన అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చరని దానిలో భాగంగానే మహిళ సాధికారత కోసం పనిచేస్తున్న ప్రభుత్వం మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, వంటగ్యాసు సబ్సిడీ, 200 యూనిట్లు విద్యుత్తు బిల్లు, అనేక కార్యక్రమాలను నిర్వీర్యంగా పూర్తి చేశారని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని తెలియజేశారు.ఇందిరమ్మ చీరల పంపిణీ విషయాల్లో ఎలాంటి ప్రలోభాలకు గురికా కావద్దని 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళ ఆడబిడ్డకు ఇందిరమ్మ చీరలు



అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం జ్యోతి ఏడిఏ తాతారావు, డిప్యూటీ తహసిల్దార్ అనూష ఎంపీ ఓ ముత్యాలరావు, స్పెషల్ ఆఫీసర్ నాగార్జున, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కిషోర్ రెడ్డి , ఓరుగంటి రమేష్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తూము పెద్ద తదితరులుపాల్గొన్నారు.

## నేటి నుండి సింగరేణి

# అధికారుల రిలే నిరాహార దీక్షలు

**ఇల్లందు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

అధికారుల వేతనాల్లో భాగమైన పిఆర్ పి బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేటి నుండి స్థానిక జిఎం కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలను చేపడుతున్నట్లు అధికారుల సంఘం తెలియజేసింది. బకాయల చెల్లింపు లో జరుగుతున్న అసాధారణ అలస్యాన్ని నిరసిస్తూ, ఆందోళనతో, రిలే నిరాహార దీక్ష అన్ని ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు నిర్వహించనున్నారు. విషయమై గతంలో14 రోజులు బ్లాక్ బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.నెల 9 న, నోటీసు ఇచ్చినప్పటికీ, ఈ విషయంలో పురోగతి లేనదువల్ల, అధికారుల సంగం నాయకులు,స్థానిక అధికారుల కార్యదర్శులు ఇతర ప్రతినిధులు పాల్గొని,ఈ మేరకు తీర్మానించారనీ తెలిపారు. దీక్షలను ఈ నెల 30 తేదీ వరకు కొనసాగించి,అప్పటికి యాజమాన్యం స్పందించకపోతే డిసెంబర్ 1 నుండి నోటీస్ లో తెలిపిన విధంగా, వర్క్ టు రూల్ కార్యక్రమాన్ని చేపడతామని తెలిపారు.



## అశ్వరావుపేటలో ఎమ్మెల్యే జారే పర్యటన

**అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**
అశ్వరావుపేట మున్సిపాలిటీలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ప్రథమంగా భగవాన్ శ్రీ సత్య సాయి శత దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక సత్యసాయి కళ్యాణ మండపంలో సత్య సాయి మందిరంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మినీ రింగ్ రోడ్ దగ్గర పరిశీలించి త్వరలో అన్ని విగ్రహాలను ప్రతిష్టించేలా చర్యలు తీసుకుంటామని ప్రజాభీష్టం మేరకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసే బాధ్యత తనదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు మండల అధ్యక్షుడు తుమ్మా రాంబాబు, దండా బత్తుల నరేష్, సూరానేని ఫణి, పైడి శ్రీనివాస్, షేక్ ముబారక్ బాబా, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## హజరత్ ముహద్దిసే కబీర్ రాక ఆనంద దాయకం-డా. నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
పట్టణపరిధిలోని రామవరం మదీనా మస్జిద్ ప్రాంగణం లో జామియా ఆలా హజరత్ లిల్ బనాత్ మదర్సా శంకుస్థాపన, భారత జాతీయ అహలే సున్నత్ వల్ జమాత్ ధర్మ గురువు అయినటువంటి ముహద్దిసే కబీర్ హజరత్ అల్లామా జియావుల్ ముస్తఫా ఖాద్రి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని రాష్ట్ర మైనార్టీ నాయకులు డా. నయీమ్ ఖురేషి పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఆదివారం మహమ్మద్ అంకుష్ ఖాద్రి రజ్వీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.డిసెంబర్ 9వ తేదీ మొట్టమొదటి సారిగా ముహద్దిసే కబీర్ హజరత్ అల్లామా జియావుల్ ముస్తఫా ఖాద్రి రామవరం నకు రాబోతున్నారని తెలిపారు. ఖమ్మం ఉమ్మడి జిల్లాలో 95 సం,,రాలు వయస్సు నిండిన హజరత్ ముహద్దిసే కబీర్ లాంటి సూఫీ గురువులు అడుగు పెట్టడం ఉమ్మడి జిల్లా చరిత్ర లో ప్రప్రథమం అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన జిల్లా ముస్లిం సోదరులకు ,వివిధ మస్జిద్ కమిటీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి ,మదీనా మస్జిద్ రామవరం అహలే సున్నత్ వల్ జమాత్ అధ్యక్షులు ఉస్మాన్ పాషా, అక్బర్ యాకుబ్ పాషా, బాబుజాని,యాకుబ్, జమాల్ , ఫైజుద్దీన్, షమి యుద్దీన్, యూత్ నాయకులు పాల్గొన్నారు.





## జూలూరుపాడులో మాదిగ మహారాజుల వన భోజన మహోత్సవం

- ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా గడిపిన ఎస్సి కుటుంబాలు
- అలరించిన చిన్నారుల ఆట పాటలు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**
జూలూరుపాడు ఎస్సి కాలనీ లోని కుటుంబాలు ఆదివారం మాదిగ మహారాజుల వన భోజన మహోత్సవం నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాదిగ కుటుంబాలు ర్యాలీగా బయలుదేరి మండల పరిధిలోని సీతారామ ప్రాజెక్టు కెనాల్ సమీపం వద్ద ఉన్న పామాయిల్ తోటకు వెళ్లారు.వన దేవతకు పూజలు నిర్వహించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అహ్లాదకరమైన వాతావరణంలో వన భోజన మహోత్సవ కార్యక్రమం జరగడంతో ఆ ప్రాంతంలో సందడి నెలకొంది.చిన్నారుల ఆట పాటలతో కుటుంబాలు సంతోషంగా గడిపారు.సహజ ప్రకృతి వాతావరణంలో మాదిగ మహారాజుల వన భోజన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వేల్పుల నరసింహారావు, పోతురాజు మోహన్ రావు,ఆనందరావు, వేల్పుల నరేందర్, రవి,ముకేష్, సంతపురపు పిరయ్య, ఉబ్బపల్లి ఆదాం, మంద కిషోర్, పోతురాజు సతీష్, నాగరాజు, గంట రాములు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించిన జిల్లా వాసి హారిక..

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
రాష్ట్ర రాజధాని నగరం హైదరాబాద్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న ఎస్.జి.యఫ్. అండర్ – 17 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ చాంపియన్షిప్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులూరుపాడు నివాసి గంధం హరిక బంగారు పతకం సాధించింది. ఎస్.జి.యఫ్ జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకం గెలిచిన హరిక రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై ఆదివారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో వరుసగా వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలపై గెలిచి బంగారు పతకం సాధించి, నేషనల్ పోటీలకు అర్హత సాధించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులూరుపాడు లో మధ్య తరగతి వ్యవసాయ కుటుంబానికి చెందిన హారిక చిన్నప్పటి నుండి రెజ్లింగ్ పై అమితాసక్తి చూపించేది. వ్యవసాయ దారుడైన తండ్రి బాలరాజు కూతురు హారికను రెజ్లింగ్ వైపునకు వెళ్లేందుకు సుముఖత వ్యక్తం చేయగా, ఆమె టీచర్ సుజాత కూడా మద్దతుగా నిలిచింది. హారికకు ఉన్న ఇష్టానికి సరైన శిక్షణ లభిస్తే బాగుంటుందని భావించి, ప్రముఖ రెజ్లింగ్ కోచ్




కాశీ హుస్సేన్ వద్ద శిక్షణ ఇప్పించారు. ఆయన శిక్షణలో అంచెలంచెలుగా ఎదుగుతూ హారిక రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించింది. ఎస్జీయఫ్ అండర్ – 17 జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయింది. హారిక జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సఖీ ఉమెన్ ప్రొటెక్షన్, వెల్ఫేర్ ఫౌండేషన్ చైర్మన్, న్యాయవాది మహమ్మద్ సాదిక్ పాషా, జెబీపీ రాష్ట్ర అధ్యక్షులు యెర్రా కామేష్ తో పాటు పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. భారత దేశం తరుపున ఒలింపిక్స్ లో ఆడి రెజ్లింగ్ లో దేశానికి బంగారు పతకం సాధించాలనేదే తన లక్ష్యమని గంధం హారిక తెలిపింది. కోచ్ కాశీ హుస్సేన్ కు తనకు సహకారం అందించిన అందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపింది.



## డీసీసీ అధ్యక్షురాలు దేవిప్రసన్నకు సన్మానం

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూ స్)**
భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఎన్నికైన తోట దేవి ప్రసన్న ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కోసం అనేక కార్యక్రమాలు చేసిన దేవి ప్రసన్న నియామకంపై సంతోషం వ్యక్తం చేసిన వారు, పార్టీ బలపడేందుకు ఆమె నాయకత్వం కీలకమని అభినందనలు తెలిపారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చిన పార్టీ హైకమాండ్‌కు, శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ డీసీసీ ప్రెసిడెంట్ దేవి ప్రసన్న హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోస్ట్ ఆఫీస్ వాసు, మందా హనుమంతు, బానోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షురాలిగా ఎన్నికైన దేవిప్రసన్న ను సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



## జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
కొత్తగూడెం పట్టణంలోని స్థానిక పద్మశాలి సంఘం భవన్ నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఎన్నికలు ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టశంకరయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.ఎలక్షన్ అబ్జర్వర్ గా ఐత కిషన్, సంజీవ్, రిటర్నింగ్ ఆఫీసర్ గా వి. మధుకర్, ఐటిడిఏ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ కే.వెంకటనారాయణ, క్రీడా సంఘాల ప్రతినిధులు,క్రీడాకారులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు :పి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎండీ బాబ్జి, కార్యదర్శి వి. వి. జి. కృష్ణ,ట్రెసరర్ కణితి నరేష్, ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో సైక్లింగ్ అసోసియేషన్ ,క్రీడాకారుల అభ్యునతికి తోడ్పాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల కార్యదర్శులు, కోచ్ లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు రంగారెడ్డి
- నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా
- భద్రాచలం లో బ్రోచర్లు ఆవిష్కరించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్ )**
నేడు కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగారెడ్డి పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఆర్ గ్యారంటీల హామీ తో పాటు అనేక వాగ్దానాలు చేసి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది.రెండు సంవత్సరాలు దాటి మూడో సంవత్సరంలో ప్రవేశిస్తున్న సందర్భంగా డిసెంబర్ 9న సంబరాలు జరుపుకోబోతున్నది సంబరాలు మారుమోగుతాయేమోగాని ప్రజల బతుకులు మాత్రం మారలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఇందిరమ్మ ఇల్లు ఆడబిడ్డలకు రూ 2500 వద్ద పెన్షన్లు రూ, 4000 పెంచటం వికలాంగులకు రూ, 3వేలు నుండి రూ 6 వేలు పెంచడం రైతు రుణాలు రద్దు ఆటో కార్మికులకు వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ 12వేలు జీవన వృత్తి నిరుద్యోగులకు నెలకు రూ 3 వేలు నిరుద్యోగ భృతి పంటలకు బోనస్సు సకాలంలో చెల్లించటం వంటి హామీలు అమలు కాలేదనీ ఆయన దుయ్యపట్టారు..ఈ సంవత్సరం అతి వర్షాల కారణముగా పత్తి,వరి, మిర్చి మొక్కజొన్న తదితర పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి,పంటల బీమాను అమలు చేయలేదని పండిన కొద్దిపాటి పంటలను కొనుగోలు చేయుటకు నిబంధనల పేరుతో రైతులను ముప్పు తిప్పలు పెట్టడం దుర్మార్గంమనీ ఆయన విమర్శించారు..ఇట్టి పరిస్థితుల్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ (ప్రజాపంథ )రాష్ట్రవ్యాప్తంగా నవంబర్ 24న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలు ప్రదర్శనలు జరపమని పిలుపునిచ్చిందని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు.ఈ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు రైతాంగము అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని. ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో సిపిఐఎంఎల్ మాసలైన్ (పార్టీ ప్రజాపంథ)పార్టీ ఆఫీసులో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కచ్చల కల్పన, డివిజన్ నాయకులు దాసరి సాయన్న,మునిగల శివ ప్రశాంత్, మునిగిల మహేశ్వరి, భాస్కరు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించిన వేళ...

- సేవాస్ఫూర్తితో కుల మతాలకతీతంగా ఆదరణ
- సామాజిక సేవలో ఎప్పుడు ముందే...
- చిరునవ్వుతో ఆయన మాట పలకరింపు
- ప్రజా సేవే నా లక్ష్యం.... మహమ్మద్ ముక్తార్ పాషా
- సూర్య దినపత్రిక ప్రత్యేక కథనం

**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అన్న మదర్ తెరిసా మాటలే స్ఫూర్తిగా... మండలంలోని అన్ని వర్గాల నిరుపేద కుటుంబాలకు ప్రజలకు ఎంతోమంది అనాధలకు, పేదలకు, చేయూతనందిస్తూ నేనున్నానని ముస్లిం వాసి కులానికి మతానికి అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు తనకు ఉన్నదాంట్లో కొద్దిగా బీదవారిని గుర్తించి ఏదో విధంగా ప్రతి ఏడాది వారిని ఆదుకుంటూ ఆళ్లపల్లి ఏజెన్సీకి ఆపద్బాంధవుడిగా నిలిచాడు. మహమ్మద్ ముక్తార్ పాషా... ఈయన సేవా కార్యక్రమాలకు పలువురి ప్రజల వద్ద నుండి ప్రశంసలు కూడా అందుకుంటున్నారు.. కష్టాల్లో ఉన్న నిరుపేదలకు సహాయం చేయాలని సంకల్పంతో సామాజిక సేవలో ముందుకు దూసుకు వెళ్తున్నారు.. సామాజిక సేవకుడు, ఎక్కడ కష్టం ఉంటుందో అక్కడ ఆ పెద్దాయన ఉంటాడు..

### ముస్లిం రంజాన్ పవిత్ర మాసం పండుగ సమయంలో వీడని సేవ

పవిత్రమైన రంజాన్ పండుగ పురస్కరించుకొని రోడ్లపై ఉన్న అనాధలుగా ఉన్నవారికి చేయూతనందిస్తూ వారి అవసరాలు తీరుస్తూ అన్నదానం చేస్తూ ఎంతోమంది ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.. అంతే కాకుండా ఆపదలో ఉన్నవారికి ఆర్థిక చేయూతనందించడం ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నా మహమ్మద్ ముక్తార్ పాషా ను పలువురు అభినందిస్తున్నారు. మరియు పలు మండలాలలోని అన్ని వర్గాల నిరుపేద కుటుంబాల ప్రజలకు నిత్యవసర సరుకులు, దుస్తులు అందిస్తూ మంచికి మారుపేరుగా నిలుస్తూ గతంలోనే ప్రజల మన్ననలను పొందుకొని ప్రజల అభిమానాలను చూడగొని ప్రజలతో శభాష్ మంచి వ్యక్తికిగా పేరుగాంచి నిరుపేదల కుటుంబాలకు తనకున్న దాంట్లో సహాయం చేస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు.

### కొందరి వాడు కాదు.. అందరివాడు ముక్తార్

జీవిత ప్రారంభంలో ఎన్నో కష్టాలు ఒడుగుదుడుగులు ఏ పని చేసిన కలిసిరాని కాలం కష్టేఫలి అని పెద్దలు చెప్పిన మాట గుర్తుకు వచ్చింది. కష్టపడి పని చేసుకుంటూ పోతే తప్పకుండా ఫలితం ఉంటుందని ముందడుగు వేశారు అంతే.. కాలం కూడా అనుకూలించింది చిన్న,



చిన్నగా ఎదుగుతూ రోజుకు ఎంతోమందికి చేయూతనిచ్చే స్థాయికి చేరారు. కాంట్రాక్టర్ ముక్తార్ పాషా... నిష్కలమైన మనసు,నిరండంబరం,, చిరు దరహాసం,మితిబాషి, సౌమ్యుడు, అందరివాడు, చిన్నా అయినా, పెద్ద అయినా ఆయనకు అందరు సమానమే చిరునవ్వుతో అందర్నీ పలకరిస్తూ ఉంటారు. ఎందరో అనాధలకు, వికలాంగులకు పేద ప్రజలతోపాటు కళలకు, కళాకారులకు, క్రీడాకారులకు ప్రోత్సాహాల అందిస్తూ ఏజెన్సీ ప్రాంతానికి పెద్దన్నగా చెరిగిపోని ముద్ర వేయబడ్డారు..

### నిత్యం ప్రజా సేవే నా లక్ష్యం

ఉపకారికి.. ఉపకారం... సబ్బండ వర్గాల జీవ సహకారం.. నిరుపేద ప్రజలకు కష్టకాలంలో చేదోడు, వాదోడుగా ఉంటూ తన అభన్న హస్తం అందిస్తూ వందల మంది పేద ప్రజలకు అండగా నిలిచి యదార్ధ హృదయం గల మనసుతో ఏండ్ల పాటు సుదీర్ఘంగా నిరుపేద ప్రజల కష్టాల్లో పాలు పంచుకొని పెద్దన్న పాత్రను పోషిస్తూ వారికి ప్రదాతగా ముక్తార్ పాషా గుర్తుండిపోయారు. పట్టణం నుండి గిరిజన పల్లెల వరకు ముక్తార్ పాషా పేరు తెలియని వారు ఉండరు అనడంలో ఏ మాత్రం అతియో శక్తి లేదని చెప్పుకోవచ్చు... వికలాంగులకు నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలతో పాటు ఆర్థికంగా సహాయం అందిస్తూ అండగా ఒక పెద్ద దిక్కుగా ఉంటారు. అంతేకాకుండా కాంట్రాక్టు రంగంలో సైతం తనకంటూ ఒక గుర్తింపు ఉంది.. కష్టాల్లో బాధల్లో ఉన్న వారిని ఆప్యాయతతో పలకరిస్తూ వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకుని వారిని ఎన్నుతట్టి ప్రోత్సహించడమే ముక్తార్ పాషా నైజం అని చెప్పుకుంటారు.

### సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న ఆళ్లపల్లి ఏజెన్సీ వాసులు



మనిషి నేటి సమాజంలో తన కుటుంబం, పిల్లలు బాగుంటే చాలు ఎదుటివారు ఎలా ఉంటే నాకెందుకు, సిరి సంపదలు కలిగి నేను, నా కుటుంబం పిల్లలతో సంతోషంగా జీవిస్తే చాలు అనుకుంటూ తమ జీవితాన్ని ముగిస్తారు.. తనతో పాటు తన చుట్టూ వారు ఎక్కడ ఆయురారోగ్యము, ఆనందంగా సిరి సంపదలపరంగా, వారు పలు రకాలుగా జీవించాలని, పలు రకాలుగా వారికి ఏమి సమస్యలు ఉండవద్దని కోరుకునేవారు నూటికి ఎక్కడో ఒకరు ఉంటారు.. నిస్వార్ధంగా ఎదుటి మనిషి కష్టాన్ని దుఃఖాన్ని ఆకలి బాధలను పట్టించుకునే ఆయన ఉన్నాడంటే అతడే ముక్తార్ పాషా అని చెప్పుకోక తప్పదు... అదే ఈ రోజుల్లో నూటికి ఎవరో ఒకరు ఉంటారు.. కానీ అవి ఏమి పట్టించుకోకుండా తన గొప్ప కన్నా పలువురిని ప్రోత్సహించి సాయం చేసే గుణం వారికి ఉంటుంది. ఎవరైనా కష్టాల్లో ఉంటే వారి పట్ల దయార్థ హృదయంతో స్పందించి వారిని ఆదుకోవడం మండల ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. కష్టమంటే ఏంటో మోసిన వ్యక్తిగా సమాజ సేవలో ముందంజలో ఉంటున్న మహమ్మద్ ముక్తార్ పాషా తన సతీమణి సైతం సమాజ సేవకు ఆయనకు వెన్ను తట్టి సపోర్టుగా నిలుస్తుంది.. ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ఏజెన్సీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర కుల మతాలకతీతంగా ఎవరికైతే కష్టం కలిగి పాషా దగ్గరికి వస్తారో వారికి నేనున్నానంటూ చిరునవ్వుతో ఆప్యాయతగా పలకరించి వారికి భరోసా కల్పించడం ఆయన నైజం చెప్పుకుంటారు. ప్రధానంగా కష్టాల్లో ఉన్న పేద ప్రజలకు ఎంతో కొంత ఆర్థికపరంగా వారికి కావలసినది సహాయాన్ని అందించి వారి కుటుంబాల్లో సంతోషాన్ని వెలుగులు నింపుతారు.ఈ నేపథ్యంలో ప్రజాసేవ కార్యక్రమాలకు మండల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా స్వేరోస్ ప్రతిజ్ఞ దివాస్ వేడుకలు

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

పట్టణంలో స్వేరోస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో స్వేరోస్ ప్రతిజ్ఞ దివాస్ వేడుకలు ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఉదయం 6 గంటలకు స్థానిక దమ్మపేట సెంటర్ నుంచి నటరాజ్ సెంటర్ అల్లూరి సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ కు 2కే రన్ ను ముఖ్యఅతిథిగా హాజరైన స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షులు చిలకబత్తిని వీరయ్య జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఆ తర్వాత స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు కేకును కట్ చేసి ప్రతిజ్ఞ దివాస్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం స్థానిక బస్టాండ్ సెంటర్ నందు గల ఆటో స్టాండ్ యందు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ ప్రతిజ్ఞ దివాస్ అనగా జ్ఞాన యోధులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పుట్టినరోజును స్వేరోస్ దేశవ్యాప్తంగా ప్రతిజ్ఞ దివాస్ గా జరుపుకోవటం ఆనువాయితీగా వస్తుంది. ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయిలకు తీసుకెళ్లి సామాన్యులను సైతం విద్యను అందించి ఎవరెస్ట్ నుండి సముద్ర గర్భంలోకి పిల్లలని పంపించిన గొప్ప యోధులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని వారి పుట్టినరోజును దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని ఈ సందర్భంగా ప్రకటించడం జరిగింది. ఈరోజున ప్రతి సంవత్సరం ఒక ప్రతిజ్ఞను తీసుకొని స్వేరోస్ అందరూ దేశ వ్యాప్తంగా దానిని అమలు చేస్తారు. ఆర్ఎస్ ప్రవీణ్ విద్య ద్వారానే పేద పిల్లల



జీవితాలు మారుతాయని విశ్వసించిన మహానుభావుడు.మనం అందరం కలిసి, ప్రవీణ్ ఆశయాలను కొనసాగిస్తూ "అక్షరం,ఆరోగ్యం,ఆర్థికం, ఆత్మ గౌరవం అనే స్వేరోస్ ధ్యేయాలతో సమానత్వ సమాజ నిర్మాణం వైపు ముందుకు సాగుతు మహనీయులు కలలుగన్న కలలను సాకారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జైభీమ్ రవీందర్, సీనియర్ స్వేరో తాళ్లూరి హరిబాబు, సీనియర్ స్వేరో ఇసనపల్లి నాగరాజు, జిల్లా జనరల్ సెక్రెటరీ రవి కిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు వానపాకుల నాగరాజు, లాయర్ అశోక్, శేషు, రామ్ నివాస్, సాయిరాం,ఎస్.పుష్ప, లికిత, భావన, త్రివేణి, దీపిక, చందన, తదితర స్వేరోలు,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానులు పాల్గొన్నారు.



# కన్యకాపరమేశ్వరి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)**

అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడినటువంటి అశ్వారావుపేట వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ కంచర్ల రామారావును లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు,లయన్స్ పెద్దలు యూఎస్ ప్రకాష్, సుబ్రహ్మణ్యం, సురేష్, చక్రం,చీమకుర్తి వెంకటేశ్వరరావు, పెద్దమల్ల పుల్లారావు, కొఠారి చలపతిరావు, కంచర్ల సత్యనారాయణ, కంచర్ల రమేష్, లైన్స్ సభ్యులు నూతనంగా ఏర్పడినటువంటి ఆలయ కమిటీ అధ్యక్షుల్ని, వైస్ ప్రెసిడెంట్ సంకా ప్రసాద్ ను శాలువాతో సన్మానించారు. కొత్తగా ఏర్పడినటువంటి కమిటీ ఆలయ అభివృద్ధి కృషిచేయాలని ఆలయానికి ప్రఖ్యాతలు తేవాలని కోరారు.



# ఇందిరమ్మ చీరల పంపిణీ

**- ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని ఎం.ఆర్.ఓ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి అర్హులైనటువంటి ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరల అందజేయాలని నిర్ణయించిన సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గుర్తు చేస్తూ మహిళలు ఆర్థికంగా స్థిరపడేందుకు దోహదపడే విధంగా అమలవుతున్న పథకాలను వివరిస్తూ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల పేరుమీద ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు కరెంటు ఫ్రీ, రూ.500 కి గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు ఆర్థిక బలం కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. పంపిణీ కార్యక్రమాన్ని దశలవారీగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నవంబర్ 19 నుంచి డిసెంబర్





9 వరకూ మొదటి దశ, పట్టణ ప్రాంతాల్లో మార్చి 1 నుంచి 9 వరకు 2 వ దశగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఓ కాంతారావు ఎంపీవో ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు ఇక్బాల్, హుస్సేన్, పోలీబోయిన తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి : కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**




జిల్లా ప్రజలకు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనలు జారీ చేశారు.జిల్లాలోని భూసమస్యల పరిష్కారానికి ప్రజలు సుదూర ప్రాంతాల నుండి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నందున, వారి సౌకర్యార్థం డివిజన్ల వారీగా ప్రజావాణి నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు భూసమస్యల పరిష్కారం కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ప్రజావాణి నిర్వహిస్తారు.అదేవిధంగా కొత్తగూడెం డివిజన్ పరిధిలోని ప్రజలు భూసమస్యల పరిష్కారం కోసం కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ప్రజావాణి నిర్వహిస్తారు.ఇతర సమస్యల పై దరఖాస్తు చేసుకునేవారు కలెక్టరేట్లోని ఇన్వార్డ్ నందు తమ దరఖాస్తులను అందజేసి రసీదు పొందగలరని దరఖాస్తుల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# సుజాతనగర్ మండల టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక





**సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్ )**

సుజాతనగర్ మండల టిఎస్ యుటిఎఫ్ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజాతనగర్ మండల టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్నటువంటి పిఆర్సి అమలు చేయాలని మరియు పెండింగ్ డిఎ లను మంజూరు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ 2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు ఐ ఎం ఎఫ్ ఎస్ ఆధార్ అప్డేట్ చేయాలని డిమాండ్ చేశారు. తర్వాత సుజాతనగర్ మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది .అధ్యక్షులుగా జి రాజారావు జనరల్ సెక్రెటరీగా ఎం రాందాస్, వైస్ ప్రెసిడెంట్స్ గా జయబాయి,వీరభద్రమ్మ ట్రెజరర్ గా బి భాస్కరరావు , సెక్రటరీలుగా సుజాత ,కృష్ణకుమారి, నరసింహారావు ,పద్మ ,సబ్ కమిటీ మెంబర్ గా బి సీతారాం ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.ఈ మండల కమిటీ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జి నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు , తావూరియా, బిక్కు, దాసు, ఈరు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 25న జూనియర్ వాలీబాల్ సెలక్షన్స్

- **ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ వీరేష్, కాంతారావు**

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)-**

ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల జూనియర్ బాల బాలికల వాలీబాల్ జట్లను ఈ నెల 25న కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు ఎంపిక చేయబడును. బాల బాలికల వయసు 01.01.2008 తర్వాత జన్మించినవారు అర్హులు. ఈ ఎంపికలకు తగిన సర్టిఫికెట్స్, ఆధార్ కార్డ్స్, 6 ఫోటోలతో హాజరు కావలసిందిగా ఆర్గనైజర్లు తెలియచేయుచున్నారు. క్రీడాకారులు ఉదయం 9:30 గంటలకు ప్రకాశం స్టేడియం వాలీబాల్ కోర్టు నందు హాజరు కావాల్సిందిగా ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్లు కే.వీరేష్, సిహెచ్.కాంతారావుకు రిపోర్ట్ చేయవలసిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 94903 31629, 99081 65033. నెంబర్లు సంప్రదించాలని కోరారు.

సూర్య




# సంక్షేమ పథకాల అమలు లో దేశానికి ఆదర్శం

- ఆడబిడ్డల సంక్షేమం ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం
- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)**

సంక్షేమ పథకాలు అమలులో దేశానికి ఆదర్శం గా తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జమలా రెడ్డి అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల సం క్షేమం ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవు తుందని, ఇప్పటికే ఆడబిడ్డలకు వరంగా పలు సంక్షేమ పథకాలు అందించామన్నారు. దేశ అభివృద్ధికి ఇందిరాగాంధీ చేసిన సేవలను గుర్తు చేశారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల చేనేత చీరలను రాష్ట్ర వ్యాప్తంగా ఆడబిడ్డలకు అందించేందుకు శ్రీకా రం చుట్టారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని రెండు సంవత్సరాల వ్యవధిలలో నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదన్నారు. మహిళల సంక్షేమ మే లక్ష్యంగా తొలిత ప్రారంభించిన పథకం ఉచిత ఆర్టీసీ ప్రయాణమని పేర్కొ న్నారు. ఉచిత విద్యుత్, ఉచిత గ్యాస్ పంపిణీ వంటి పథకాలు ఇప్పటికే అమలవుతున్నాయని తెలిపారు. ప్రతి పేదోడి ఇంటికల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మొదటి దఫాలో ఇప్పటికే పలువురు ఇందిరమ్మ ఇ ల్లు నిర్మించుకున్నారని రాబోయే రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తామని, దళారు లు మాట నమ్మి మోసపోవద్దని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు రానివారు నేరుగా తన ని కలవాలని అధికారుల ద్వారా ఎంక్వయిరీ చేయించి అర్హులై ఉంటే తప్పకుండా ఇల్లు ఇప్పించే బాధ్యత తానదని హామీనిచ్చారు. ఆడబిడ్డలకు చీరలు అందించటం ఆనందంగా ఉందని, గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరల పేరుతో నాసిరకం చీరలు అందించారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ లోనే సిరిసిల్లలో నేతన్నలు తయారు చేసిన చీరలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్వాక్రా మహిళ లకు, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఆడబిడ్డకు చీరను అందించామని ఆయన అన్నారు.మొదటి దఫా లో 9840 చీరలు మండలానికి చేరాయ ని ప్రతి గ్రామంలోని డ్వాక్రా గ్రూపు సంఘాలకు వాళ్ల వారి వివో ఏల ద్వారా ప్రతి ఇంటికి చీర లు అందిస్తారని ఆయన అన్నారు. మొదటి ద ఫాలో రానివారికి రెండవ దఫాలో చీరలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్క వివో ఏ సభ్యురాలను పిలిచి చీరను అందించారు. మండలంలోని 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కె ఆర్ కె ప్రసాద్, పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ ఎమ్మెల్యే

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**

వస్త్ర పరిశ్రమ చేనేత కార్మికులు తయా రుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రం లోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు. ఆదివారం టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఎంపీడీవో బి.మల్లీశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతు లకల్పన, మరమ్మతుల పనులు, అమ్మ ఆదర్శ పాఠశాల ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు అందించామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండోరోజు నుంచే మహి ళలకు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళల కు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు.అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూక్య దేవానా



యక్, నియోజకవర్గ నాయకులు కోరం. సురేందర్, బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్ రావు, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఆత్మ కమిటీ చైర్మన్ బోడా .మంగీలాల్ నాయక్, తాసిల్దార్ లంకపల్లి. వీరభద్రం, ఎస్ డి సి కార్తీక్, డిఆర్డిఏ ,డిపిఎం సమ్మక్క, నాయకులు ఇది గణేష్, పోషాలు, బానోత్ రవి, భూక్య సర్దార్, బానోత్ బద్రు, మాజీ సర్పంచ్. రెడ్యానాయక్, లక్కీ నేని. శ్యాంబాబు, బానోత్ సరోజ, ఆంగోత్ శివ, వాంకుడోత్ పుణ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చింతా వెంకట్రావు మృతి

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చింత వెంకట్రావు అనారోగ్యంతో మరణించారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధి చాకలి బజారులోని ఆయన స్వగృహంలోని భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు మూడు రంగుల కాంగ్రెస్ జెండా ను కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన అంతిమ యాత్రలో కుమారులు చింత ప్రసాద్,చింతా నాగరాజు,అల్లుళ్ళు పుల్లారావు, అప్పారావు లతో కలిసి చింతా వెంకట్రావు అంతిమ యాత్రలో కొత్వాల పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, మహిపతి రామలిం గం,వై వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్,బాదర్ల జోషి, కాపర్తి వెంకటాచారి, ఉండేటి శాంతి వర్ధన్,డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, యమ్మన మల్లికార్జున్, కనగాల నారాయణరావు, పెం డ్యాల కృష్ణమూర్తి, బోశెట్టి సాంబయ్య, బాదర్ల నాగేశ్వరరావు, దర్మసోత్ ఉపేందర్, భూక్య గిరిప్రసాద్,బానోతు బాలాజీ,బండి అంజయ్య పాల్గొన్నారు.



# ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)**

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో భగవాన్ శ్రీ పుట్టపర్తి సాయిబాబా 100వ పుట్టిన రోజు సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు సుధాకర్,లాల్ బాబు,ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్బంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి ప్రేమ, సేవామార్గాన్ని బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకలలో పాల్గొనడం సంతోషదాయకంగా ఉందన్నారు.సాయిబాబా ఆధ్యాత్మిక,సామాజిక సేవలకు గుర్తుగా ఈ శత జయంతిని శత వర్ష జన్మోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సాయిబాబా స్థాపించిన విద్యా సంస్థలు,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు,తాగునీటి పథకాలు మానవాళికి మార్గదర్శకాలుగా నిలిచాయని వక్తలు తెలిపారు. బాబా బోధించిన సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ,అహింస అనే పంచ మానవ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు.



# వార్డుల్లో మహిళా రిజర్వేషన్ పై రాజకీయ పార్టీలతో సమావేశం

- లాటరీ పద్ధతిలో జాబితా,కలెక్టర్ ఆమోదం కొరకు పంపమన్న ఎంపీడీఓ అజయ్

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)**

మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం పలు రాజకీయ పార్టీలతో ఎంపీడీఓ పూరేటి అజయ్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీల వార్డుల్లో మహిళా రిజర్వేషన్ రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడారు.వారి సమక్షంలో వార్డులకు మహిళా రిజర్వేషన్లు ఖరారు చేసారు.లాటరీ పద్ధతి ద్వారా ఖరారు చేసిన జాబితా ఆమోదం కొరకు జిల్లా కలెక్టర్ కు పంపించామని ఎంపీడీఓ అజయ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసిరామ్, సూపర్నెంటెంట్ తాళ్లూరి రవి, కార్యాలయ సిబ్బంది, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# చీరల పంపిణీ కార్యక్రమంను విజయవంతం చేయండి

**-వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కోరారు.మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పేరుతో అందించే చీరలను సోమవారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.18 ఏళ్లు దాటిన యువతులకు కూడ చీరలు అందించనున్నట్లు తెలిపారు.మండలం లోని అనంతనగర్,కోరట్లగూడెం, చెన్నారం తదితర గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అదే విధంగా కోనాయిగూడెం లో వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం కు రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తంబూరు దయాకర్ రెడ్డి చేతులు మీదుగా చీరల పంపిణీ, పార్టీలో చేరికలు జరుగుతుందని పేర్కొన్నారు.కావున నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కోడలి గోవిందరావు,బచ్చలకూరి నాగరాజు ,పాకనాటి కన్నారెడ్డి,కొచ్చర్ల శ్రీనివాసరావు,కొమ్మినేని విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత దంత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ వాసు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



లైన్స్ క్లబ్, డాక్టర్ ప్రత్యూష డెంటల్ కేర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక మండల కేంద్ర ంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. స్థానిక లయన్స్ క్లబ్ డైరెక్టర్ డాక్టర్ వాసు నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ వాసు మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు హాజరై ఉచిత శిబిరాన్ని రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. శిబిరానికి హాజరైన పేషెంట్లను డాక్టర్ ప్రత్యూష పరిశీలించారు. హాజరైన 60 మంది పేషెంట్లకు ఉచిత వైద్యంతో పాటు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మండల అధ్యక్షులు కొనతం శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు రాయల నాగేశ్వరరావు క్లబ్ డైరెక్టర్ కళావతి డాక్టర్ శ్రీపతి జయ చందర్ కొనతం ఉమాశంకర్ చల్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా మారిన అభ్యర్థుల ఎంపిక..!

**-నిరాశ చెందిన ఆశావాహులు...**

**-పలు చోట్ల రెబల్ పోటీ కి సై అంటున్న నేతలు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



పంచాయతీ పోరు కు సిద్ధం కావటంతో గ్రామాలలో అభ్యర్ధుల ఎంపిక రసవత్తరంగా మారుతుంది. నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో ఎస్టీ లకు- 4,ఎస్సీ లకు -7, బీసీ లకు -4, జనరల్ అభ్యర్ధులకు 17 స్థానాలను రిజర్వ్ కావటంతో ఆశావాహుల పరిస్థితి తారుమారైంది. నిన్నటి వరకు తానే గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థిని అంటూ గొప్పలు చెపుకుని అనుచరులను వెంట వేసుకుని విందులు చేసిన నాయకుల ఆశలు ఆడియాసలు అయ్యాయి. చాలా పంచాయతీలలో ద్వితీయ శ్రేణి నాయకులు స్థాయి కి మించి అందినకాడికల్లా అప్పులు తెచ్చి ఖర్చులు చేశారు. తీరా రిజర్వేషన్ వచ్చే సరికి మారటంతో పరిస్థితి తలకిందులైంది.తాజాగా బయటకు వెళ్లాలంటేనే ఆలోచిస్తున్నారు. ఇక మరి కొన్ని పంచాయతీలలో జనరల్ స్థానం కేటాయించిన చోట తాను కూడా బరిలో ఉన్నానని సంకేతాలు పంపుతున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పార్టీ పరంగా 42% ఇవ్వాలని నిర్ణయించడంతో జనరల్ స్థానాలలో కూడా బీసీలకు ఇవ్వాలని కార్యచరణను రూపొందించారు.

మోటాపురం బరిలో కృష్ణారావు....

మండలంలోని మోటాపురం గ్రామపంచాయతీ జంటలకు కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణారావు పంచాయతీ బరిలో నిలుస్తున్నట్లు ప్రకటించారు. తొలిత పార్టీ అధిష్ఠానమును ఒప్పించి టికెట్ను సంపాదించేందుకు చాప కింద నీరుల ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా ఇతర పార్టీలకు చెందిన నాయకుల మద్దతు కోరినట్లు సమాచారం. అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు తనం అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మొత్తం మీద మోటాపురం పంచాయతీ అభ్యర్థి ఎంపిక రసవత్తరంగా మారుతుంది. బరిలో నిలిచేదేవరు...ఏ పార్టీలు ఎవరితో కలుస్తాయి...అనే విషయాల పై గ్రామంలో సందిగ్ధత నెలకొంది.

# కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**

మండలంలోని బాసిత్ నగర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ ధరావత్ బాలాజీ నాయక్ ఇటీవల మృతి చెందగా ఆదివారం 2009 బ్యాచ్ కానిస్టేబుళ్లు కలిసి రూ.రెండు లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందించి, బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ కే. ఆంజనేయులు జంపయ్య, కృష్ణ, మాధవ్ ,సన్నీ, రవి, శంకర్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (TS UTF) తిరుమలయపాలెం మండల

## నూతన కమిటీని ఏకగ్రీవ ఎన్నిక




**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(TS UTF) తిరుమలయపాలెం మండల నూతన కమిటీని ఖమ్మం యూటీఎఫ్ భవన్ నందు జరిగిన 12వ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో నూతన మండల అధ్యక్షులుగాబి. కేశ్యా , ప్రధాన కార్యదర్శిగా జి .రవిబాబు, ఉపాధ్యక్షులు గావిఎస్. లక్ష్మి ,కట్ట. శ్రీనివాసరావు, కోశాధికారిగా గంగాధర్, ఆడిటర్ యన్. సుధాకర్, కార్యదర్శులుగా ఎన్ .కవిత కుమారి కె. రాఘవ ఐ .రంజిత్ ఎం. శ్రీనివాసరావు ఎస్ .వెంకటేశ్వర్ రెడ్డి, ఎం నీరజ.ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు చే ఎన్నికల అధికారి నరసయ్య ప్రమాణం చేశారు.

# నేడు కామేపల్లిలో ఎమ్ ఎల్ ఏ పర్యటన!

**-గింజల నరసింహ రెడ్డి. మండలపార్టీ అధ్యక్షులు.**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక ముందు ఉదయం 10.00 గంటలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ మరియు సీఎం రిలీఫ్ ఫండ్ మరియు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం మన ప్రియతమ నాయకులు గౌరవ శాసన సభ్యులు శ్రీ కోరం కనకయ్య గారిచే పంపిణీ కార్యక్రమం కలదు కావున మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ పార్టీ ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల సభ్యురాలు, డ్వాక్రా సభ్యురాలు, గ్రామ సమైక్యలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన తుమ్మల

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వేం సూరు మండలంలో ఆదివారం పర్యటించారు. మండల కేంద్రం లో సీనియర్ జర్నలిస్ట్ కృష్ణమూర్తి సతీమణి హైమావతి అనారోగ్యంతో మృతిచెందగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు . మల్లెల్లి రాఘవులు కొడుకు శ్రీనివాస భార్య మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ మండల నాయకులు, ఉపాధ్యాయుడు ఈశ్వర చారి మాతృమూర్తి వెంకటరమణ అనారోగ్యంతో మృతిచెందగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తుమ్మల వెంట మాజీ సర్పంచ్ ఎండి షైజుద్దీన్, మాజీ జెడ్పిటిసి బొమ్మన పోయిన వెంకటేశ్వరరావు, గడిపర్తి రాంబాబు, బొంతు భాస్కరరావు, గరికపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వేద పాఠశాలలో ఘనంగా సత్య సాయిబాబా జయంతి వేడుకలు

**-వాసవి నటరాజ బృందం వారిచే భజన కార్యక్రమం**

**వైరా సూర్య ఆర్సి ః**

వైరా వేద సమితి వేద పాఠశాల నందు శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా వేద పాఠశాల నందు సత్య సాయి బాబా జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు ఉదయం ఎనిమిది గంటలకు దుర్భాకుల కుమార శర్మ అవధాని బాబా వారిని అలంకరించి అలంకరణ చేసి స్వామివారికి హారతి నిర్వహించారు అనంతరం సాయంత్రం ఆరు గంటలకు శ్రీ వాసవి నటరాజ భక్త బృందం నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు అనంతరం బాబా వారి జయంతి సందర్భంగా వేద పాఠశాల నందు కటింగ్ చేశారు తీర్థప్రసాదాలు అనంతరం భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జిల్లా సత్యసాయి సేవా సంస్థలు నిర్వాహకులు సభ్యులు చల్లగుండ్లకుమార్ డాక్టర్ కాప మురళీకృష్ణ మాట్లాడుతూ ఆధ్యాత్మిక ప్రబోధం అంటే అది సమాజసేవ అన్న మానవతామూర్తి కరుణ రస స్వరూపురుడు కరుణ రస భగవాన్ సత్యసాయిబాబా అని తెలిపారు సహాయం చేసే గుణమే దైవగుణంగా బాశిస్తుందని సత్యం ప్రేమ శాంతి అహింస అనే ధర్మ సూత్రాలను ప్రతి మానవుని అంతరంగంలో వెళ్లి విరియాలని బోధించే వారిని అన్నారు అందరి పట్ల ప్రేమ భావాన్ని కలిగి ఉండటాన్ని మించిన ఉత్తమ గుణం మరొకటి లేదని అందరితో ప్రేమతో మసిలితే చాలు అప్పుడు హింసకు తావుండదని బాబాభావించే వారిని తెలిపారు బాబా చూపిన బాటలో నడవడమే మనం ఆయనకిచ్చే నిజమైన నివాళిని ఈ సందర్భంగా తెలిపారు. స్వామివారి వందో పుట్టు పండగ విశ్వవంత జరుప ుకుంటున్న వేళ స్వామి వారి పుట్టు పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ంగా జరుపుతామని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నడుస్తూ తరిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్వామి అనుగ్రహానికి పాత్రులైన సత్య సాయి సేవా సంస్థలు ఆర్గనై జేషన్ కార్యవర్గ సభ్యులు సమితి భజన మండలి కన్వీనర్లు కార్యవర్గ సభ్యులు మహిళలు యూత్ సభ్యులు పెద్ద సభ్యులందరికీ ప్రేమ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దుర్భాకుల రాధిక కామేశ్వరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు సెచెరుకూరి శ్రీనివాసరావు రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావు నాళ్ళ నాగేశ్వరరావు గజ్జల కృష్ణమూర్తి ఉయ్యూరి రామకృష్ణ చింతలపూడి వెంకటేశ్వరరావు మాదినేని సునీతనాగమల్లేశ్వరి కన్యదారి హనుమాయమ్మ నూకల అన్నపూర్ణ గజ్జలమణి నాళ్ళ నాగమల్లేశ్వరి గోకుల వేదమూర్తి కస్తూరి దంపతులు దితరులు పాల్గొన్నారు.





# పలు కార్యక్రమాల్లో రవికిరణ్







**సూర్య ప్రతినిధి ఖమ్మం**

రఘునాథపాలెం మండలం కోయచేలక బిఆర్ఎస్ నాయకులు మడుపు శ్రీనివాసచారి కుమార్తె కీర్తి – మోహనచారి వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సర్పంచ్ హరిప్రసాద్,నున్నా శ్రీనివాస్,బిక్షమయ్య ,వెంకట్,ప్ర పసాద్, నరేష్, తదితరులు.ఖమ్మం కెసిఆర్ నగర్ బి ఆర్ఎస్ నాయకులు నగేష్ స్వామి ఇరుముడి కార్యక్రమానికి, ఖమ్మం శ్రీనివాస్ నగర్ తేజావత్ లక్ష్మా ఇటీవల మరణించగా వారి దశదిన ఖర్మకు హాజరై నివాళులు అర్పించిన రవికిరణ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ కూరా కుల వలరాజు, నాయకులు పాల దుగు పాపా రావు,కిషన్ ,వెంకటేశ్వ ర్లు, సేవి యా,సందీప్,బాబు పాల్గొన్నారు.



# బ్రాహ్మణ నిత్య అన్నదాన సేవా సమితి నూతన కార్యవర్గ ఎన్నిక

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర బ్రాహ్మణ నిత్య అన్నదాన సేవాసమితి నూతన కార్యవర్గ ఎన్నికను ఆలయ చైర్మన్ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి,మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం నిత్యాన్నదాన సత్రం వద్ద జరిగిన కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కాసులనాటి రామకృష్ణ శాస్త్రి, ప్రధాన కార్యదర్శిగా మార్తి వెంకటరమణ, కోశాధికారిగా ఉప్పల శ్రీనివాస శర్మ,ప్రచార కార్యదర్శిగా కాశావఝుల.భాను ప్రకాష్ శర్మ,గౌరవ అధ్యక్షులుగా ఉప్పల విజయదేవశర్మలను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే బ్రాహ్మణ కుటుంబ సభ్యులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్చకులు రఘురామకృష్ణ శాస్త్రి, విజయకృష్ణ,సాయి అభిలాష్ శర్మ,రాజు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**బోనకల్,**


**సూర్య(మేజర్ న్యూస్):**



జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు తమ సంఘం కృషి చేస్తుందని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు తెలిపారు. బోనకల్లో ఆదివారం జరిగిన ఆ సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏళ్ల తరబడి జర్నలిస్టులుగా పని చేస్తున్న వారికి ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులను ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబించడం సరికాదన్నారు. అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా ఎందుకు జాప్యం చేస్తు న్నారని ప్రశ్నించారు. జర్నలిస్టులంతా వృత్తి నైపుణ్యం పెంచుకుంటూ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. తమ సంఘ సభ్యత్వాలను అన్ని మండలాల్లో చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, పాత్రికేయులు యంగల అమరయ్య, దేగల వేలాద్రి, మందా సత్యానందం, యంగల గౌతం, ఎస్ కె. బడే, బాజీ షరీఫ్, కె. నాగేశ్వరరావు, టి. రమేష్, ఎస్. మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు దీపక్ చౌదరి






**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా నాగాండ్ల దీపక్ చౌదరిని నియమి ంచిన సందర్భంగా వారు ఈ రోజు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రావుని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది,ఈ సంద ర్భంగా మంత్రి నాగండ్ల దీపక్ చౌదరి ని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి....

## ఎమ్మెల్సీ తాత మధుసూదన్



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన ప్రజా వైద్యులు ఆర్.ఎం.పి అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ అక్కినపల్లి కృష్ణ... ఉపేంద్ర దంపతుల కుమారుడైన అక్కినపల్లి ప్రణయ్ కుమార్ ప్రవల్లికల వివాహ వేడుకల్లో పాల్గొని వధువరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న పసలాది సత్యనారాయణ దొండేటి అశ్విని కుమార్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ చామకూరి రాజు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పరికపల్లి చంద్రశేఖర్ పసలాది ముత్తయ్య తాత రవీందర్ చామకూరి సునీల్ చిట్టి గోకినపల్లి వెంకటేశ్వర్లు గోకినపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు




## జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**
కొత్తగూడెం పట్టణంలోని స్థానిక పద్మశాలి సంఘం భవన్ నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఎన్నికలు ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టతం కరయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.ఎలక్షన్ అబ్జర్వర్ గా ఐత కిషన్, సంజీవ్, రిటర్నింగ్ ఆఫీసర్ గా వి. మధుకర్, ఐటిడిఏ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ కే.వెంకటనారాయణ, క్రీడా సంఘాల ప్రతినిధులు,క్రీడాకారులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు :పి. వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎండీ బాబ్జి, కార్యదర్శి వి. వి. జి. కృష్ణ,ట్రెజరర్ కణితి నరేష్, ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో సైక్లింగ్ అసోసియేషన్ ,క్రీడాకారుల అభ్యునతికి తోడ్పడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల కార్యదర్శులు, కోచ్ లు, క్రీడాకారులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నయీమ్ ఖురేషి

**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)**
కొత్తగూడెం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, రైల్వే బోర్డ్ మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో రాష్ట్ర మైనారిటీ నాయకులు డా.నయీమ్ ఖురేషి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అంజుమన్ జిల్లా అధ్యక్షులు ఎండి. అమీర్ ఖాద్రి, శమీద్దీన్, ఇక్బాల్ ఖురేషి, ఎండీ అక్బర్, ఖమర్, ఫైజుద్దీన్, ఎండి యాకుబ్ ఎండీ. జమాల్, తదితరులు పాల్గొని పాల్గొన్నారు.

## నేడు ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్)**
ఇల్లందు మండలంలోని పలు గ్రామాలలో ఐటిడిఏ క్రింద మంజూరైన ఇందిరమ్మ ఇ ళ్లకు ఎమ్మెల్యే కోరం కనకయ్యశంకుస్థాపన కార్యక్రమలు చేయనున్నారని కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు తెలిపారు.ఉదయం 8 గంటలకు బొజ్జాయి గూడెం గ్రామపంచాయతీ, 9 గంటలకు సుదిమళ్ళ గ్రామ పంచాయితి, 9:30 గంటలకు బాలాజీ నగర్ గ్రామపంచాయతి, 10 గంటలకు సుభాష్ నగర్ గ్రామపంచాయతి,అనంతరం మధ్యాహ్నం 1.00 గంటలకు స్థానిక సంస్థలపై ఇల్లందు మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంప్ ఆఫీస్ లో జరుగుతుందని పులి తెలిపారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అయ్యప్ప దీక్షపరుల పాదయాత్ర ప్రారంభించిన డి.ఎస్.పి అబ్దుల్ రహిమాన్

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పట్టణం నడిబొడ్డున సజీవ గంగా నది వలె ప్రవహిస్తున్న ముర్రేడు వాగు ఒడ్డున వేంచేసి కొలువై ఉన్నట్టి శ్రీ లక్ష్మీ గణపతి, శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, అయ్యప్ప స్వామి వారలకు పూర్తిస్థాయిలో మహోన్నతమైన,మహత్తరమైన దివ్య ఆలయాల సన్ని ధానమును నిర్మించ తలపెట్టి 2015 జనవరి 25 న దైవజ్ఞులచే నిర్ణయింప బడిన సుహుమూర్తము నకు భూమి లోపల 18 అడుగుల లోతున మూడు ఆలయాలకు వేద మంత్రాలు, స్వామి శరణు ఘోషల మధ్యన శంకుస్థాపన నిర్వహించి నేటి వరకు మొదటి స్లాబును పూర్తి చేసారు. స్వామివారి ఆలయాలు మొదటి అంతస్తులో నిర్మింపబడతాయి. ఆలయ విశిష్టతలు: ప్రస్తుత సన్నిధాన నిర్మాణ ప్రాంగణానికి ఉత్తర దిశ నుండి ముర్రేడు వాగు ప్రవహించుచు ఆలయ ప్రాంగణాన్ని తాగుతూ తూర్పునకు అభిముఖంగా సాగి పోవుచున్నది. అలాగే కాశీలోని గంగా నది ఉత్తరం వైపు నుండి ప్రవహిస్తూ విశ్వేశ్వర ఆలయాన్ని తాకుచూ తూర్పునకు అభిముఖంగా సాగి పోవుచున్నది. కాశీలోని విశ్వేశ్వర ఆలయమునకు ఉన్నటువంటి వాస్తు ప్రస్తుతం ఈ ఆలయానికి మాత్రమే సంతరించ బడి ఉన్నది. కావున ఈ నూతన సన్నిధానము కూడా అనతి కాలములోనే దక్షిణ కాశీ లాగున విరాజుల్లుతుంది అనడములో అతిశయోక్తి లేదని ఋత్వికుల ఉవాచా. ముందస్తు జాగరుకలతో తరతరాలు నిలిచిపోయే విధమైన మహత్తరమైన సన్నిధానాన్ని నిర్మాణం చేయుచున్నారు. ఆలయ నిర్మాణంలో పాలుపంచుకోవడం అన్నది సమస్త దానము లలో కెల్లా అత్యున్నతమైనది కావున ప్రతి హిందువు, ప్రతి భక్తుడు తమ శక్తి కొలది స్వామి వారి ఆలయల నిర్మాణమునకు విరాళాలను అందజేసి తరించ వలసినదిగా, తాము చెల్లించిన విరాళముల కు తగు రసీదును తప్పనిసరిగా పొందవలసినదని విజ్ఞప్తి చేయుచున్నారు.కాగా సదరు సన్నిధాన నిర్మాణం త్వరితగతిన పూర్తి కావాలనే సంకల్పం తో జగన్నాధపురం పెద్దమ్మ తల్లి



ఆశీస్సులు కోరుతూ కొత్తగూడెం, ముర్రేడు వాగు వద్ద నున్న అయ్యప్ప సన్నిధానం నుండి అనేకమంది దీక్షాపరులు పాదయాత్ర గా పెద్దమ్మ తల్లి దేవాలయానికి బయలుదేరిన సందర్భంగా కొత్తగూడెం సబ్ డివిషనల్ పోలీస్ ఆఫీసర్ షేక్. అబ్దుల్ రహమాన్, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెందు రాజమల్లు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర లో సుమారు 200 మందికి పైగా దీక్షాపరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు

- సిసి రోడ్లను ప్రారంభించిన పినపాక శాసనసభ్యులు పాయం

**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**
మండలపరిధిలోని రేగళ్ల గ్రామపంచాయతీలో రూ.5లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది ఏళ్లలో ఇవ్వని రేషన్ కార్డులు ఇందిరమ్మ ప్రభుత్వం రాగానే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి ఒక్కరికి ఆరు కేజీల సన్నబియ్యాన్ని అందిస్తున్నదన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి రూ 5 లక్షల ఆర్థిక సహాయం చేస్తూ సొంతింటి కలను నెరవేరుస్తుందని తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ ప్రయాణం, రూ.500 కి గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, రైతు బీమా, రైతుబంధు, వ్యవసాయ రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన విద్య పౌష్టిక ఆహారం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో రాష్ట్ర



ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం దరఖాస్తు రూపంలో ఎమ్మెల్యేకి విన్నవించుకోగా అధికారులను సమస్యలు పరిష్కరించాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.ఓ కాంతారావు. ఎంపీవో ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షులు ఇక్బాల్, హుస్సేన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజ రామనాథం, మాజీ సర్పంచ్ వసంతరావు, కాంగ్రెసు పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షులు నియామకం హర్షనీయం

- మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తోట దేవి ప్రసన్న ను నియమించడం హర్షనీయమని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య స్పష్టం చేశారు. ఏఐసిసి భద్రాద్రి కొత్తగూడెం డిసిసి అధ్యక్షులుగా ప్రకటించిన దేవీ ప్రసన్నను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగి మహిళా కాంగ్రెస్ ని జిల్లా వ్యాప్తంగా బలపరిచి ప్రతి మండలంలో గ్రామస్థాయి వరకు కార్యకర్తలతో పరిచయాలు ఉన్న వ్యక్తి దేవి ప్రసన్న అన్నారు.బిఆర్ఎస్




ప్రభుత్వంలో ఎన్నో రకాలుగా ఇబ్బందులు గురిచేసి అక్రమ కేసులు బనాయించి నిర్బంధలకు గురిజేసిన భయపడకుండా పార్టీ మెంబర్షిప్ గాని కార్యకర్తలకు ఏ అవసరమైన గాని ఒక మహిళ అనేది మర్చిపోయా నేనున్నా అని పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తి కి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం చాలా సంతోషమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కాంగ్రెస్ నాయకులు వేముల స్వరూప, నాజీమా బేగం,సప్పిడి మాధురి,ఇస్లావత్ ద్వాలి పాల్గొన్నారు.






# మోడీ ప్రభుత్వ చర్య అప్రజాస్వామికం

- లేబర్ కోడ్స్ కార్మికుల పాలిట ఉరిగా మారాయి
- స్వతంత్రోద్యమ ఆకాంక్షలు నెరవేరలేదు
- సిఐటియు జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు

**మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**

మోడీ ప్రభుత్వ చర్య అప్రజాస్వామికమని..నయా ఉదారవాద ఆర్థిక విధానం దూకుడుగా అమలవుతుందని..లేబర్ కోడ్స్ కార్మికుల పాలిట ఉరిగా మారాయని.. సిఐటియు అఖిలభారత కోశాధికారి ఎం సాయిబాబు అన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఐటియు నాలుగవ మహాసభలు (కిన్నెర కళ్యాణమండపం)కూకట్ల శంకర్ నగర్ లోని ఎర్ర శ్రీకాంత్ ప్రాంగణంలో కొలగాని బ్రహ్మచారి అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే మహాసభల్లో ముందుగా సిఐటియు సీనియర్ నాయకులు ఎం వి అప్పారావు జెండా ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులు కూకట్ల శంకర్, ఎర్ర శ్రీకాంత్ లకు ఎం సాయి బాబు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి బి మధు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా మహాసభలను ప్రారంభించి.. మాట్లాడుతూ దేశంలో 50 కోట్ల కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వారి హక్కులను హరించేందుకు మోడీ ప్రభుత్వం ఆ కోడ్ లను తీసుకొచ్చిందన్నారు. 8 గంటల పని దినం స్థానంలో 12 గంటల పని వద్దని.. దానివలన కార్మికులను బానిసత్వంలోకి నెట్టి నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక చట్టాలను తుంగలో తొక్కి తెచ్చిన లేబర్ కోడ్ ల అమలు ఆపాలన్నారు. మోడీ ప్రభుత్వం చట్ట విరుద్ధంగా ప్రజాస్వామ్యంగా కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో కార్పొరేట్లకు ఊడిగం చేసే లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో కార్మికుల అభిప్రాయాలకు విలువ ఇవ్వకుండా వ్యవహరించడం తగదన్నారు. స్వతంత్ర్యానికి ముందు ఆ తర్వాత పొందుతున్న హక్కులపై మోడీ ప్రభుత్వం గొడ్డలివేటు వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్ట్ తీర్పు ప్రకారం కార్మికులకు రూ, 26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంఖ్య పది మంది కంటే తక్కువ ఉన్న యూనిట్లను తనిఖీల నుంచి మినహాఇంచారన్నారు. పని ప్రదేశాలలో భద్రత ఆరోగ్యం పని పరిస్థితులు మరింత హీనస్థాయికి చేరే ప్రమాదం ఉందన్నారు. కార్మికులకు సామాజిక భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు . విప్లవకరమైన ట్రేడ్ యూనియన్ సిఐటియు సంపద సమానంగా పెంచాలనే ఆశయంతో పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అన్నవరపు కనకయ్య సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ జే రమేష్, కే బ్రహ్మచారి ,ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు నెల్లూరి నాగేశ్వరరావు, రుద్ర నాగరాజు, చిట్టిబాబు సిఐటియు జిల్లా నాయకులు జి పద్మ, ఎం వి అప్పారావు, పిట్టల అర్జున్, గద్దల శ్రీనివాసరావు, ఈసం వెంకటమ్మ ఎస్ ఏ నబి, దొడ్డ రవికుమార్, కే సత్య, బి వెంకటరాజు, నర్సారెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి ఆహ్వాన సంఘం కోశాధికారి సత్రపల్లి సాంబశివ రావు సిఐటియు మండల కన్వీనర్ కొడిశాల రాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ హెవీ వాటర్ ప్లాంట్ ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యదర్శి పోతురాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.



## డిసిసి అధ్యక్షులు నియామకం హర్షనీయం

- మండల పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తోట దేవి ప్రసన్న ను నియమించడం హర్షినీయమని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ స్పష్టం చేశారు. జిల్లాలో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగి మహిళా కాంగ్రెస్ ని జిల్లా వ్యాప్తంగా బలపరిచి ప్రతి మండలంలో గ్రామస్థాయి వరకు కార్యకర్తలతో పరిచయాలు ఉన్న వ్యక్తి దేవి ప్రసన్న అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో రకాలుగా ఇబ్బందులు గురిచేసి అక్రమ కేసులు బనాయించి నిర్బంధలకు గురిజేసిన భయపడకుండా పార్టీ మెంబర్షిప్ గాని కార్యకర్తలకు ఏ అవసరమైన గాని ఒక మహిళ అనేది మర్చిపోయా నేనున్నా అని పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తి కి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం చాలా సంతోషమన్నారు.



## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



- ఇందిరమ్మ చీరల పంపిణీలో ఎమ్మెల్యే పాయం

**మణుగూరు ఆర్ సి/పినపాక,సూర్య(మేజర్ న్యూస్)**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఆదివారం పినపాక మండల కేంద్ర రైతు వేదికలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని.. మహిళల ఆర్థిక స్థిరత్వం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు ఉపయోగపడుతున్నాయన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇళ్ల నిర్మాణానికి రూ 5 లక్షల సహాయం, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్లు కరెంటు ఉచితం, రూ.500కు గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు ఆర్థికబలం కల్పించే చర్యలు ప్రభుత్వం చేపట్టిందని వివరించారు.ఇందిరమ్మ చీరల పంపిణీని దశల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ బీ. తాతారావు, తహసీల్దార్ జి. గోపాలకృష్ణ, ఎంపీఓ కే. వెంకటేశ్వరరావు, ఐకేపీ ఏపీఎం ఊటుకూరు విజయలక్ష్మి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సావిత్రి, హౌజింగ్ ఏఈ వినీత, మెడికల్ ఆఫీసర్ దుర్గాభవాని, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జి. రామనాథం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఉడుముల లక్ష్మిరెడ్డి, పేరం వెంకటేశ్వరరావు, దాట్ల రాజేష్, కొర్స ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



## 30 వరకు బోర్ల సర్వీస్ ఛార్జీలను చెల్లించాలి

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):**

ఈనెల 30 వరకు వ్యవసాయ బోర్ల సర్వీస్ ఛార్జీలను వ్యవసాయ వినియోగదారులు తప్పనిసరిగా చెల్లించాలని బొమ్మనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఏ.ఈ .పిండిప్రోలు బుజ్జి కన్నయ్య ఆదివారం తెలిపారు. బొమ్మనపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేషన్ సెక్షన్ పరిధిలోని వ్యవసాయ వినియోగదారులు తమ వ్యవసాయ బిల్లులను సకాలంలో చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు. ఇంటి విద్యుత్ బిల్లులు, నిర్ణయించిన తేదీలోనే చెల్లించాలని, బకాయిలు ఉన్న వినియోగదారుల కనెక్షన్లు వెంటనే నిలిపివేయబడతాయన్నారు. 75 రూపాయల పెనాల్టీ, అలాగే వడ్డీ భారం పడకుండా ఉండేందుకు ,వ్యవసాయ మోటర్ బిల్లులు, గృహాల విద్యుత్ బిల్లులను నిర్దిష్ట గడువు లోపు చెల్లించాలని, గడువుల్లో చెల్లించడం ద్వారా, వినియోగదారులు తమ ఆర్థిక భారంను తగ్గించుకోవచ్చు అన్నారు. విద్యుత్ సరఫరా నిలకడగా కొనసాగేందుకు, బొమ్మనపల్లి ఆపరేషన్ సెక్షన్ విద్యుత్ శాఖకు వినియోగదారులు పూర్తిగా సహకరించాలని కోరారు.

# టీఎస్ యుటిఎఫ్ పాల్వంచ మండల ఎన్నిక

- **అధ్యక్షులుగా ఎం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జి హరి సింగ్**

**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)**

పాల్వంచ మండల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పాల్వంచ మండల శాఖ మహాసభ మండల అధ్యక్షులు ఏ విజయభాస్కర్ అధ్యక్షతన జరిగింది. మహాసభలో ముందుగా పతాకావిష్కరణలు జరిగాయి, ఎస్ టి ఎఫ్ ఐ పతాకాన్ని రిటైర్డ్ సీనియర్ నాయకులు డీ జోగయ్య, టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని ఆర్ సురేష్ బాబు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల ను ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయించాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన మినహాయింపును ఉద్దేశించి మాత్రమే ఉపాధ్యాయులు టెట్ పరీక్ష రాయలేదని, ఇప్పుడు అకస్మాత్తుగా ఐదు సంవత్సరాలు సర్వీస్ కలిగిన ఉపాధ్యాయులు అందరూ తాము సర్వీస్ లో కొనసాగాలంటే మరియు ప్రమోషన్ పొందాలంటే ఉపాధ్యాయులు తప్పక ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ పాస్ కావాలని నిబంధన విధించడం సరి కాదని తెలిపారు. వెంటనే విద్యాహక్కు చట్టాన్ని సవరించి ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి నివేదిక తెప్పించుకొని మెరుగైన పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని, పెన్షనర్లకు ఇవ్వాల్సిన బకాయిలు గత రెండు సంవత్సరాలకు పైగా పెండింగ్లో ఉన్నాయని వాటన్నింటినీ వెంటనే చెల్లించాలని, ఫైరవి డిప్యూటేషన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మండల మహాసభలో సంవత్సర కాలంగా జరిగిన కార్యకలాపాల నివేదికను ప్రధాన కార్యదర్శి ఎస్ కే యాకూబ్ పాషా ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి ఆమోదించారు అనంతరం మండల శాఖకు సంబంధించి ఎన్నిక జరిగింది. ఎన్నికకు ఎన్నికల అధికారిగా జిల్లా కోశాధికారి ఎస్ వెంకటేశ్వర్లు అబ్జర్వర్లుగా రాష్ట్ర కార్యదర్శి బి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు వ్యవహరించారు. మండల నూతన కమిటీ. మండల అధ్యక్షులుగా ఎం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జి హరి సింగ్, ఉపాధ్యక్షులుగా ఏ విజయభాస్కర్, పి సత్య శ్రీ, కోశాధికారిగా ఎం రాజులు, కార్యదర్శులుగా బి అంబ్రికా జాదవ్, బి శ్రీనివాసరావు, ఎస్ యశోద, వి సోమ్లా, ఈ సమ్మయ్య, కే బాబురావు, ఈ వెంకటేశ్వర్లు, టీ బాలు, ఎస్ కోటేశ్వరరావు, ఈ జీవన్, ప్రేమ్ కుమార్, నాగేంద్ర ప్రసాద్ మండల ఆడిటర్ గా టి వెంకన్న, ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ గా వి టి ఆర్ మోహన్ రావు, మహిళా సబ్ కమిటీ కన్వీనర్ గా కే సువర్చల,



సభ్యులుగా హబీబున్నిస, అంజని, అస్మా, సుధారాణి, నాగమణి, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ గా పి. రాంబాబు ఎన్నికైనారు. ఈ మహాసభలో నాగమణి, బి జానకి రాములు, డీ జోగయ్య, ఎం మల్లికార్జున రావు, వై గోవిందరావు, ఆర్ సురేష్ బాబు, బి. ఈరు, బి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షులు నియామకం హర్షనీయం

**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)**

– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తోట దేవి ప్రసన్న ను నియమించడం హర్షినీయమని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ స్పష్టం చేశారు. జిల్లాలో కష్టపడి అంచెలంచెలుగా ఎదిగి మహిళా కాంగ్రెస్ ని జిల్లా వ్యాప్తంగా బలపరిచి ప్రతి మండలంలో గ్రామస్థాయి వరకు కార్యకర్తలతో పరిచయాలు ఉన్న వ్యక్తి దేవి ప్రసన్న అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో రకాలుగా ఇబ్బందులు గురిచేసి అక్రమ కేసులు బనాయించి నిర్బంధలకు గురిజేసిన భయపడకుండా పార్టీ మెంబర్షిప్ గాని కార్యకర్తలకు ఏ అవసరమైన గాని ఒక మహిళ అనేది మర్చిపోయా నేనున్నా అని పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తి కి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం చాలా సంతోషమన్నారు.

## కార్మిక చట్టాలపరిరక్షణకు పోరాటాలు అవసరం




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్):**

వివిధ రంగాలలో పనిచేసే కార్మికుల కోసం, కార్మిక చట్టాల పరిరక్షణ కోసం ,ఐక్య సమరశీల పోరాటాల అవసరమని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ అన్నారు. ఆదివారం టేకులపల్లి లో ఐ ఎఫ్ టి యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ,కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ప్రతులను ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్మికులు అనేక త్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను, మోదీ ప్రభుత్వం రద్దు చేసి, కార్పొరేట్ పెద్దల లాభాలకు అనుగుణంగా చట్టలలో మార్పులు తీసుకవచ్చాడని, ఈ మార్పులు కార్మిక వర్గం పై పెను ప్రమాదం చూపనున్నాయని, కార్మికులకు రక్షణ గా ఉన్న చట్టాలను, బీజేపీ ప్రభుత్వం కాలరస్తున్నద న్నారు. కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చింత భద్రం, శేఖర్, కృష్ణ, సునీల్, నాగమల్లేశ్వరావు, కోనయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్





**147 మంది రోగులకు పరీక్షలు**

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ నందు సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. కార్డియాలజీ అండ్ న్యూరాలజీ– నిఖిల్ హాస్పిటల్ ,హైదరాబాద్ మరియు న్యూరాలజీ, యురాలజి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ –డెక్కన్ హాస్పిటల్ నిపుణ వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలు అందించారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 147 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ సూచనలతో ఏర్పాటు చేశారు.అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ శ్రీ పి.బి. అవినాష్ , హెల్త్ ఆఫీసర్ డా. లలిత , మెయిన్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.